# రామాలయం ఐదోవ వార్షికోత్సవం



యలమంచిలి : యలమంచిలి పట్టణంలో నిర్మించిన రామాలయం ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నాడు సీతా రాములవారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణం వేద పండితుల నడుమ శాస్త్రోక్తంగా జిరిగింది కళ్యాణంలో కర్రి సత్యనారాయణ దంపతులు కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి ఆరాధ్యుల సుబ్రహ్మణ్యం సీతా రాముల కళ్యాణ ఘట్టాన్ని భక్తులకు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుప్రభాత సేవ భక్తులు స్థానికులు పాల్గొని కళ్యాణి వీక్షించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

### ఆర్‌జెఎల్ వలన కలిగే
# నష్టాలపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న మేకా సత్యనారాయణ, తాతబాబు

మాకవరపాలెం : ఆర్‌జెఎల్ వరి విత్తనాల వలన కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా రైతు సంఘం కార్యదర్శి మేకా సత్యనారాయణ, మాకవరపాలెం మండల సిపిఐ కార్యదర్శి తాతబ్బాయి అన్నారు. శుక్రవారం వారు వరి విత్తనాల పంపిణీ ప్రక్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఆర్‌జెఎల్ విత్తనాలు సరఫరా చేయాలని అయినా సంబంధిత అధికారులను అడగ్గా ఆర్‌జెఎల్ విత్తనం వలన క్రిమి, కీటకాలకి అనుకూలమైన విత్తనం అవడం వలన ఈ విత్తనం దిగుబడి తక్కువ వస్తుందని, దీని కన్న మంచి దిగుబడినిచ్చే స్వర్ణ, సాంబమసూరి, 1001 విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారన్నారు.

ఈవిషయాన్ని గ్రామంలో రైతు సదస్సులు నిర్వహించేటప్పుడు ఆర్‌జెఎల్ విత్తనాల వలన వచ్చే నష్టాన్ని తెలియ పర్చకపోవడం వలన రైతులు ఆర్‌జెఎల్ విత్తనాల కోసం ఎగబడుతున్నారన్నారు. ఆన్‌లైన్‌లో లేని రైతులకు కూడా విత్తనాలు సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మరణ ధృువపత్రంపై విచారణ



దేవరాపల్లి : మండలంలోని ఎం.అలమండలో తప్పుడు మరణధృువపత్రం ఇచ్చారంటూ వచ్చిన ఫిర్యాదుపై డీఎల్పీఓటీ. కొండలరావు, శుక్రవారం ఆ గ్రామంలోని బహిరంగ విచారణ చేశారు. జుంజూరు ఆదిలక్ష్మి అనే మహిళ ఏ గ్రామానికి చెందిందో తెలీదు స్థానికేతరులైన ఆమె ఎమ్. అలమండ 1997లో మ ృతి చెందినట్లు ఆ గ్రామ పంచాయతీకి చెందిన పంచాయితీ కార్యదర్శి వై.అప్పలరాజు ,2016 వ సంవత్సరంలో మే నెలలో తప్పుడు మరణ ధ్రువపత్రం ఇచ్చారని జంజూరు శివ గణేష్ అనే వ్యక్తి వారం రోజుల కిందట కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు విచారణ చేసి నివేదిక ఇవ్వాల్సిందిగా డీఎల్పీఓ టీ .కొండలరావు ,ను డిపిఒ ఆదేశించారు. డిపిఓ ఆదేశాల మేరకు శుక్రవారం ఎం. అలమండలో బహిరంగ విచారణ చేపట్టారు. గ్రామస్తుల్ని విచారణ చేశారు. ఆ ఇంటి పేరు కలిగిన వారెవ్వరూ తమ గ్రామంలో లేరని ఆ గ్రామానికి చెందిన కొంతమంది విచారణ అధికారికి లిఖిత పూర్వకంగా వాగ్మూ లం ఇచ్చారు. దీంతో పాటు ఆ ధృువపత్రం జారీ చేసిన సమయంలో కార్యదర్శిగా విధులు నిర్వర్తించి ఇప్పటికీ అక్కడే పనిచేస్తున్న వై. అప్పలరాజు పిలిపించి విచారణ చేశారు. ఆ ధృువపత్రాన్ని తాను ఇవ్వలేదని ధు ృవపత్రంపై పెట్టిన సంతకం తనది కాదని దానిపై వేసిన స్టాంప్ సైతం తమ పంచాయతీది కాదని లిఖిత పూర్వకంగా విచారణఅధికారికి ఆయన వాగ్మూలంమిచ్చారు. ఈ విచారణలో డీఎల్పీవో తో పాటు ఈవోపీఆర్డీ ఎం .రాధిక, తదితరులు పాల్గొన్నారు.

### నేడు నూతన భవనంలో
# మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

యలమంచిలి : యలమంచిలి మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం 29వ తేది శనివారం నాడు నూతనంగా నిర్మించిన మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నామని కమిషనర్ సింహాచలం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో జిరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, ఇంకా చేయాల్సిన చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

# ఉక్కపోత..కరెంట్ కోత

విజయనగరం: జిల్లాలో గత పదిరోజులుగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. పగలంగా ఉక్కపోతతో ప్రజలు భీతిల్లిపోతున్నారు. దానికితోడు ఎక్కడ చూసినా దాహం కేకలు... పట్టటణాన్ని ఒదిలి ఎందరో ఇప్పటికే ఇతర ప్రాంతాలు వెళ్ళిపోయారు. నీరులేక...భూగర్భజలాలు ఎండిపోయి... బావులు.. చెరువులు చుక్కనీటి కోసం ఎదురుచూస్తున్నాయి. ష్టణప్రాంతంలో అసలు వానలు జాడ కన్పించకపోవడం దానికి తోడు అప్రకటిత విద్యుత్‌కోతతో ఎందరో వడదెబ్బకు గురిఅవుతున్నారు. సీజనల్ వ్యాధులపట్ల అప్రమతతంగా ఉన్నా పరిస్థితులు అనుకూలంగా లేక పలువురు ఇబందులు పడుతున్నారు. హతవిధి ...కాలానికి తగ్గట్టుగా వాతావరణం లేకపోవడంతో విస్తుపోతున్నారు.

# లింగ నిర్ధారణ నేరం

విజయనగరం: లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని లింగనిర్ధారణ చేయరాదని సీనియర్ సివిల్ న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి వి.లక్ష్మీరాజ్యం తెలిపారు. మహారాజా ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో నిర్వహించిన న్యాయఅవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. లింగ నిర్ధారణ పిండ ఆపరేషన్ చేయరాదని స్పష్ట చేశారు. స్కానింగ్ సెంటర్‌లలో ఈ మేరకు బోర్డులు ఏర్పాటుచేయాలన్నారు. నింగనిర్ధారణ చేసిన తర్వాత అమ్మాయి అని తెలిసి, అబార్షన్ చేసి వైద్యులు శిక్షించబడతారని అన్నారు. 5ఏళ్ళ నుడి 10 ఏళ్ళ వరకు జైలుశిక్ష, జరిమానా విధించ బడుతుందని తెలిపారు. మనదేశంలో స్త్రీ పురుషులు ఇద్దరు సమానమని ఈ భూమిపై జీవించే హక్కు అందరికి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ కె.సీతారామరాజు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కౌన్సిలర్,పేనల్ అడ్వకేట్ పిసి పిఎన్డి యు.రవిశంకర్ పాల్గొన్నారు.

# 30 నుంచి షెటిల్ పోటీలు



అనకాపల్లి : మాజీ మంత్రి దాడి వీరభద్రరావు జన్మదిన వేడుకలలో భాగంగా ఈనెల 30 నుండి షెటిల్ బ్యాట్‌మెంట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని వైసీపీ నాయకులు కాండ్రేగుల శ్రీరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 13, అండర్ 15 విభాగాలలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. అలాగే జార్జిక్లబ్ ఆవరణలో ప్రతీ రోజు ఉదయం 9 గంటల నుండి 15 ఏళ్లలోపు బాల బాలికలకు చెస్ పోటీలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. పోటీల ఆర్గనైజర్‌గా కాండ్రేగుల సుబ్రమణ్యం, కర్రి భరత్, బొడ్డేడ కిరణ్, కె. మనోజ్, పెంటకోట సాగర్ వ్యవహరిస్తారని చెప్పారు. అబ్దుల్ కలాం సేవా సంస్ధ ఆద్వర్యంలో ఈ పోటీలు జరుగుతాయని శ్రీరాములు పేర్కొన్నారు. వివరాలకు 8121521566 నెంబరులో సంప్రదించాలని కోరారు.

### పేద విద్యార్థుల సంక్షేమమే
# శ్రీసాయి సేవా సమితి లక్ష్యం

**-పెదనందిపల్లి సాయి సేవా సమితి రావాడ శశిభూషణరావు**

దేవరాపల్లి : ప్రతి పేద విద్యార్థికి తన వంతు సాయి సాయంగా పెదనందిపల్లి శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో రావాడ శశిభూషణరావు ,సమకూర్చిన బ్యాగులు ,నోటుపుస్తకాలు ,స్టేషనరీ, మొదలగు సామాగ్రిని శుక్రవారం మండలంలోని పెదనందిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాల అలాగే తారువ ఎంపిపి స్కూల్ ,చిననందిపల్లి , చంద్రయ్యపేట, ఎంపిపి స్కూల్స్ కు ప్రతి విద్యార్థిని విద్యార్థులకు పైన తెలిపిన సామగ్రిని ఉచితంగా సాయి పేరిట పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శశిభూషణరావు మాట్లాడుతూ ,ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన ప్రతి విద్యార్థిని విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ఈ సామగ్రిని అందించడం సాయి కల్పించిన మహాభాగ్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పోతల రఘు వెంకటప్రసాద్ ,ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోడుభూమి పట్టాల కోసం...గిరిజనం...నిరసన గళం



విజయనగరం: తరతారాలుగా గిరజనులు కన్నతల్లిలా చూసుకుంటున్న గిరిపోడు వ్యవసాయానికి వీసమెత్తు విలువలేకుండా పోయింది. ఎప్పుడు ఫారెస్టు అధికారులు కన్నెర్ర చేస్తారో...ఏ రోజు బతుకు రోడ్డునపడుతుందో తెలయని అయోమయంలో దినదినగండం నూరేళ్ళ ఆయుష్‌లా జీవనం సాగిస్తున్నారు. జిల్లాలో కురపాం, జి.ఎల్.పురం, కొమరాడ, జి.ఎం.వలస గిరిశిఖర పరివాహక ప్రాంతాల్లో కొండపోడు వ్యవసాయం చేసుకుని కాలం నెట్టుకొస్తున్న గిరిజనం నానాటికి పెద్దల, పోలీసుల ఫారెస్ట్‌గార్డుల బెదిరింపులకు తాళలేక శుక్రవారం నిరసన గళం విన్పించారు. గిరిజనులందరికి ఫారెస్ట్ చట్టంలోని పోడుచట్టం పట్టాలు ఇవ్వాలని నినదించారు. తాతముత్తాతల నుండి చేస్తున్న భూమిసాగుకు రక్షణ కల్పించమని డిమాండ్ చేశారు. వేలాదిగా గిరిజనులు పార్వతీపురం పట్టణాన్ని సముద్రంలా తాకారు. ఒకరా ఇద్దరా వేలాది కుటుంబాలు పిల్లాపాపలతో..వృద్ధులతో తరలివచ్చారు. భారీ ప్రదర్శన నిర్వహించారు. పార్వతీపురం ప్రాంత గిరిజన సంఘ కార్యదర్శి రెడ్డిశ్రీరామూర్తి ఆధ్వర్యంలో ఐటిడిఎ కార్యాలయాన్ని చుట్టుముట్టారు. 2005లో ఈ విషయమై పార్లమెంటులో ఫారెస్ట్ చట్టం తెచ్చింది. ప్రతి గిరిజనుడికి కుటుంబానికి 10 ఎకరాల వరకు పట్టాలు ఇవ్వాలని నిర్ణయం జరిగింది. అయితే కొండపోడు పట్టాలు ఇవ్వమని &ప్రభుత్వ చెప్పినా దానిని ఆచరణలోకి ఎవరూ తీసుకురాలేదు. వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని కొందరు దళారులు గిరిజనులను దోచుకుంటున్నారు. 20వేల దరఖాస్తులు ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని కదిలల్చే నాధుడే కరవైయ్యాడు. ఆ విషయం తెలిసినా ఫారెస్ట్ అధికారులు మాటిమాటికీ దాడులకు దిగి గిరిజనుల బతకుపై అగ్గిరాజేస్తున్నారు. అసలే అంతంత మాత్రం పంట అందులో తుపాను గాలులకు కొట్టుకుపోయింది కొంత. ఫారెస్టు అధికారుల దాడులకు పరిహారం కొంత. ఇలా ఉండగా ఈ ఏడాది పట్టాలు లేని గిరిజన పోడు వ్యవసాయదారులైన గిరిజనుల పై సుప్రీంకోర్టు నుంచి తీర్పు వచ్చింది. పట్టాలు లేని గిరిజనులు భూమలను ఖాళీచుయాలని హుకుం జారీ అయింది. దాంతో చేసేదిలేక శుక్రవారం తమ గోడును ప్రజలకు విన్పించి పాలకులను కదిలించాలని పెద్ద ఎత్తున నిరసనగళం విన్పించారు. గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని, వ్యవసాయానికి పెట్టుబడులు మంజూరుచేయాలని, జి.ఓ.నెంబరు 60 ప్రకారంగిరిజన గ్రామాలను పంచాయితీలుగా విభజించాలని, ఐటిడిఎ అసిస్టెంట్ ప్రాజక్టు అధికారి విజయకుమార్‌కు వినతి పత్రం ఇచ్చారు. అధికారులతో చర్చింది చర్చావేదిక ఏర్పాటుచేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొలక కుమార్, ఏజన్సీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి రామస్వామి, కొమరాడ మండల కార్యదర్శి కొల్లి సాంబమూర్తి, పాచిపెంట కార్యదర్శి కోరాడ ఈశ్వరరావు, జి.ఎం.వలస కార్యదర్శి కె.సీతారాం, మక్కువ కార్యదర్శి మంచాల శ్రీను గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఏపీ, తెలంగాణ సంబంధాల్లో గుణాత్మక మార్పు

స్వచ్ఛమైన హృదయంతో వ్యవహరించారన్నారు. మహారాష్ట్రతో సయోధ్య ఉండటంతోనే కాళేశ్వరం నిర్మించుకోగలిగామని చెప్పారు. తక్కువ ఖర్చుతో రెండు తెలుగు రాష్ట్రాలకు కావాల్సిన నీరు అందించడమే లక్ష్యంగా పనిచేద్దామని జగన్‌తో కేసీఆర్ అన్నారు. ఈ సందర్భంగా కృష్ణా, గోదావరిలో నీటి లభ్యతపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కృష్ణా, గోదావరిలో కలిపి 4వేల టీఎంసీల నీటి లభ్యత ఉందని.. అందుబాటులో ఉన్న నీళ్లతో రెండు రాష్ట్రాలను సుభిక్షం చేయవచ్చని కేసీఆర్ అభిప్రాయపడ్డారు.

ట్రైబ్యునళ్ల చుట్టూ తిరిగితే ప్రయోజనం ఉండదు

గోదావరిలో ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలోకి వెళ్తున్నాయని కేసీఆర్ అన్నారు. నీళ్ల కోసం ట్రైబ్యునళ్లు, కోర్టుల చుట్టూ తిరిగితే ప్రయోజనం లేదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నదుల అనుసంధానం అనే ప్రతిపాదన చేస్తోందని.. మన అవసరాలు తీర్చాక కేంద్రం ప్రతిపాదనపై నిర్ణయం తీసుకోవచ్చన్నారు. గోదావరి నీటిని శ్రీశైలం, నాగార్జున సాగర్‌కు తరలిస్తే ఇరు రాష్ట్రాలకు మేలు జరగుతుందని చెప్పారు. దీంతో రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు, పాలమూరు, నల్గొండ జిల్లాలకు లబ్ధి కలుగుతుందన్నారు. ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశం సారాంశాన్ని మంత్రులు ఈ సాయంత్రం 5గంటలకు మీడియాకు వెల్లడించనున్నారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సంపూర్ణంగా, సమర్థవంతంగా వినియోగించి రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రతీ మూలకు సాగునీరు, మంచినీరు అందించే విషయంలో కలిసి ముందుకు సాగుతామని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు కల్వకుంట్ల చంద్రశేఖర్రావు, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలు పచ్చగా కళకళలాడాలని, వ్యవసాయానికి, తాగునీటికి, పరిశ్రమలకు నీటి కొరత రాకుండా చూడాలనే లక్ష్యంతో ఉన్నట్లు వివరించారు. నదీ జలాల వినియోగానికి సంబంధించి గతంలో ఉన్న వివాదాలను గతం గతః అన్న రీతిలో మరిచిపోయి, మంచి మనసుతో రెండు రాష్ట్రాలకు ఎంత వీలయితే అంత మేలు చేసే విషయంలో రెండు రాష్ట్ర ప్రభుత్వాలు ఏకాభిప్రాయంతో ఉన్నాయని ప్రకటించారు.

జగన్‌తో పాటు ఏపీ సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం, సీఎం ముఖ్య కార్యదర్శి అజేయకల్లం, మంత్రులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, రాజేంద్రనాథ్‌రెడ్డి, కన్నబాబు, పేర్ని నాని హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున సీఎస్ ఎస్‌కే జోషి, మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీజీ.. మీ శ్రమే.. మీ విజయం

ఇరు దేశాల మధ్య దీర్ఘకాలిక సంబంధాలు కొనసాగాల్సిన అవసరం ఉంది. అందుకు భారత్ ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది అని మోదీ వ్యాఖ్యానించారు.

అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. వాషింగ్టన్-దిల్లీ మధ్య ఎప్పటికీ మెరుగైన సంబంధాలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు. వాణిజ్య, రక్షణ అంశాల్లో భారత్‌తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇరు దేశాల మధ్య బలమైన స్నేహబంధం కొనసాగుతుందని హామీ ఇస్తున్నాను. సార్వత్రిక ఎన్నికల్లో మీరు (మోదీ) అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకున్నారు. మీ విజయం మీ శ్రమకి గుర్తింపు. మిలిటరీ, రక్షణతో పాటు ఇతర రంగాల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తాయి. వాణిజ్య, ఉత్పత్తి రంగాలపై తదుపరి జరిగే సమావేశాల్లో చర్చించుకుందాం అని ట్రంప్ వ్యాఖ్యానించారు. శుక్రవారం జరిగే జీ-20 సదస్సులో పాల్గొనేందుకు ఇప్పటికే ఆయా దేశాధినేతలు ఒసాకా చేరకున్నారు.

ఉగ్రవాదంతో ఆర్థిక వ్యవస్థకు ముప్పు..

అనంతరం జరిగిన బ్రిక్స్ దేశాల అనధికారిక సమావేశంలో మోదీ పాల్గొన్నారు. ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటంలో ప్రపంచ దేశాలు భాగం కావాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదం వల్ల మానవ మనుగడకు తీవ్ర ముప్పు పొంచి ఉందని పునరుద్ఘాటించారు. అలాగే ఉగ్రవాదంతో దేశాల ఆర్థిక వ్యవస్థలు ఛిన్నాభిన్నం అయ్యే ప్రమాదం ఉందని.. సామాజిక అస్థిరతకూ దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు.

## నేడు విశాఖకు జగన్ రాక.. పర్యటన వివరాలు

మరియు నేవల్ సిబ్బందితో కలసి భోజనము చేస్తారు .అక్కడ నుండి నేరుగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి విశాఖ విమానాశ్రమానికి రోడ్ మార్గాన రాత్రి 9 గంటలకు చేరుకొని ప్రత్యేక విమానంలో గన్నవరం బయలుదేరి వెళ్తారు ..

## 37మంది డీఎస్పీలకు స్థానచలనం

చెందిన నాయకులను ఇబ్బందులకు గురిచేసిన వారు ఉన్నారు. అంతేకాకుండా బదిలీ అయినవారిపై పలువురిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. రెండు రోజుల్లో మరిన్నీ బదిలీలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బదిలీ అయిన అధికారులు: బి.శ్రీనివాసులు... ఎస్డీపీవో కర్నూలు బాబు ప్రసాద్..ఎస్డీపీవో గూడూరు మురళి కృష్ణ..ఎస్డీపీవో నెల్లూరు టౌన్ ఎన్.టి.వి. రామ్ కుమార్..ఎస్‌బీ డివిఎస్పీఅనంతపురం

ఎన్.యుగేంద్ర బాబు..ఎస్డీపీవో,పలమనేరు ఎన్.వెంకట రామ ఆంజనేయులు..ఎస్డీపీవో,చిత్తూరు పి.వి.ఎస్.ఎస్.ఎం.వి.అర్.వర్మ ఎస్డీపీవో,కాకినాడ జి.రామ ఆంజనేయులు..డిఎస్పీ ఎస్బి గుంటూరు..అర్బన్ కే. శ్రీనివాసరావు ..ఎస్డీపీవో ,ప్రొద్దుటూరు ఎస్.వి.వి.ప్రసాదరావు...ఎస్డీపీవో ,అనకాపల్లి ఏ.వి.ఎల్.ప్రసన్న కుమార్..ఏసీపీ..వైజాగ్ నార్త్ , జి.పూర్ణ చంద్రరావు ..ఏసీపీ వైజాగ్ ఈస్ట్ బి.ప్రసాదరావు..ఎస్డీపీవో ,కాశీబుగ్గ సి హెచ్.వి.రామ రావు ..ఎస్డీపీవో ,పెద్దాపురం పై.మహేష్ ..ఎస్డీపీవో,గుడివాడ వి.పోతురాజు ..ఎస్డీపీవో,అవనిగడ్డ , బి.శ్రీనివాసరావు ..ఎస్డీపీవో ,నూజివీడు

వై.బి.పి.టి.ఏ.ప్రసాద్.. ఏసీపీ విజయవాడ సెంట్రల్ ఎన్.మురళి కృష్ణ ..డిఎస్పీ,ఎస్బి , పశ్చిమ గోదావరి. వి.కాలేషావలి ...ఎస్డీపీవో ,సత్తెనపల్లి , జి.రామకృష్ణ ...డిఎస్పీ ,గుంటూరు నార్త్

యు.నాగరాజ్ ఎస్డీపీవో , చీరాల ఏ.ఎస్.సి.బోస్ ..ఎస్డీపీవో ,నందిగామ ఎన్.రామారావు ...డిఎస్పీ ,రాజముండ్రి సెంట్రల్ విక్రమ్ శ్రీనివాస్ రావు ..డిఎస్పీ ,ఇంటెలిజన్స్ ,ఒంగోలు డి.అమర్నాథ్ నాయుడు..డిఎస్పీ ,ఇంటెలిజన్స్ ఎం.శ్రీనివాస్ రావు.. డిఎస్పీ,ఏపి ఎస్బి జె .మల్లికార్జున వర్మ ..డిఎస్పీ ,ఇంటెలిజన్స్,కడప బి.విజయ్ భాస్కర్.. ,డిఎస్పీ ,ఇంటెలిజన్స్ డి.శ్రవణ్ కుమార్ ...డిఎస్పీ ,ఇంటెలిజన్స్, కృష్ణ

### ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి సీఆర్డీఏ నోటీసు

సాంకేతిక సిబ్బంది పరిశీలనతో ప్రతిపక్షనేత చంద్రబాబు నివాసం ఉంటున్న ఇల్లు అక్రమంగా నిర్మించిందేనని నిర్ధారించినట్లు సీఆర్డీఏ నోటీసులో పేర్కొంది. చంద్రబాబు నివాసం ఉంటోన్న భవనం యజమాని లింగమనేని రమేష్ పేరిట నోటీసులు జారీ చేశారు.

కృష్ణా నదీతీరంలో..

లింగమనేని రమేష్ కొన్నేళ్ల క్రితం అతిథిగృహంగా నిర్మించిన భవనాన్ని 2015లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు లీజుకు తీసుకుని అందులో నివసిస్తున్నారు. ఈ అతిథిగృహం అక్రమ కట్టడమేనని.. ఇందులో నివాసం ఏమిటని మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి గతంలో న్యాయస్థానానికి వెళ్లారు. చంద్రబాబు నివాసం ఉంటోన్న జీ+1 భవనంలో అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు చేసుకున్నారని, వాటికి అనుమతులు తీసుకోలేదని సీఆర్డీఏ నోటీసులో పేర్కొంది. నిబంధనలకు విరుద్ధంగా కట్టిన జీ+1 భవనం, ఇతర నిర్మాణాలను వారం రోజుల్లో తొలగించాల్సి ఉందని, వాటిని ఎందుకు నిర్మించారో వివరణ ఇవ్వాలని సీఆర్డీఏ నోటీసులో స్పష్టం చేసింది. సీఆర్డీఏ నుంచి ముందుగా అనుమతి తీసుకోకపోవడం, ఏపీ బిల్డింగ్ రూల్స్ 2012, నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ 2015 జారీ చేసిన ఉత్తర్వులు, అమరావతి క్యాపిటల్ సిటీ జోనింగ్ రెగ్యులేషన్ 2016కి విరుద్ధంగా ఈ నిర్మాణాలు ఉన్నట్లు సీఆర్‌డీఏ అభిప్రాయపడింది. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి పరిధిలోని డి.నెం.250, 254,272,790/1లో ఎకరం ఆరు సెంట్ల స్థలంలో అనుమతిలేని పైఅంతస్తు, గదులు, హెలిప్యాడ్ నిర్మాణాలను షోకాజ్ నోటీసులో పొందుపరిచారు.

## అన్ని అనుమతులున్నాయ్

కూల్చివేస్తున్నారని విమర్శించారు. ఈ భవనాన్ని గ్రామ పంచాయతీ అనుమతి తీసుకొనే నిర్మించారని చెప్పారు. 2011లోనే ఈ భవన నిర్మాణానికి అనుమతులు తీసుకున్నారన్నారు. ఈత కొలను నిర్మాణానికి ఎన్‌వోసీ కూడా ఇచ్చారని.. వ్యవసాయ భూమిలో నిర్మించారని రూ.18లక్షలు నాలా పన్ను కూడా కట్టారని అచ్చెన్నాయుడు వివరించారు.

### ప్రముఖ రచయిత్రి ఛాయాదేవి

1953లో కాలేజీ మ్యాగజైన్ లో ప్రచురించిన అనుభూతిఆమె మొదటి కథ. అప్పటి నుంచి ఛాయాదేవి ..చాలా వరకు మధ్య తరగతి కుటుంబాలలోని స్త్రీలు ఎదుర్కొనే సమస్యల గురించి, పురుషాధిక్యతకు లోబడిన స్త్రీల గురించి చాలా కథలు రాశారు. కొన్ని కథలు హిందీ, తమిళ, మరాఠీ, కన్నడ భాషలలోకి అనువదించబడ్డాయి. ఆమె కథల్లో బోన్‌సాయ్ బ్రతుకు, ప్రయాణం సుఖాంతం, ఆఖరికి ఐదు నక్షత్రాలు, ఉడ్‌రోజ్ కథలు చాలా ప్రసిద్ధిపొందాయి. ఆడపిల్లల పెంపకంలోనూ, మగపిల్లల పెంపకంలోను వివక్ష చూపిస్తూ ఆడవాళ్ల బ్రతుకులను బోన్ సాయ్ చెట్టులా ఎదగనివ్వటం లేదని చెప్పే కథ బోన్ సాయ్ బ్రతుకు. ఈ కథని 2000 సంవత్సరంలో ఆంధ్రపదేశ్ ప్రభుత్వం 10వ తరగతి తెలుగు వాచకంలో చేర్చింది. సుఖాంతం అనే కథ నేషనల్ బుక్ ట్రస్ట్ వారి కథాభారతి అనే సంకలనంలో 1972లో ప్రచురించారు.

## ఎవరిపైనా మాకు వ్యక్తిగత కక్షలేదు

ప్రభుత్వానికి సహకరించడం నేర్చుకోవాలని విపక్ష నేతలకు బొత్స సూచించారు. విద్యుత్ ఒప్పందాల్లో రూ.2600 కోట్లు ప్రభుత్వం నష్టపోయిందని..దానిపైనా విచారణ చేయిస్తామన్నారు. ప్రభుత్వం తన పని తాను చేసుకుంటూ పోతుందని బొత్స చెప్పారు.

# పాఠశాలలకు సరఫరా కాని మధ్యాహ్న భోజనం

**ఆకలితో ఇళ్లకు వెళ్లిన విద్యార్థులు**

**జీ. స్ట్రీట్ పాఠశాలలో ఖాళీ కంచాలతో నిరసన తెలిపిన విద్యార్థులు, తల్లిదండ్రులు**



చోడవరంః ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నవ ప్రయాష్ సంస్థ ద్వారా సరఫరా చేస్తున్న మధ్యాహ్న భోజన పథకం శుక్రవారం రాక పోవడంతో చోడవరం, బుచ్చియ్య పేట, చీడికాడ మండలాలకు చెందిన సుమారు 150 పాఠశా లలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఉంటుందనే ఉద్దేశ్యంతో కేరేజ్‌లు తీసుకు రాకుండా విద్యార్థులు పాఠశాలలకు వచ్చారు. అయితే పాఠశాలలకు భోజనం సరఫరా లేకపోవడంతో విద్యార్థులు ఆకలితో తిరిగి వెళ్ళారు. ప్రభుత్వ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులు చాలా వరకు గ్రామీణ ప్రాంతాల వారు కావడంతో తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్ళి పోవడంతో ఇంటి వద్ద ఆకలితో అలమటించారు. పాఠశాలలకు భోజన సరఫరా లేకపోతే ముందుగానే సమాచారం ఇస్తే బాగుండేదని, తరగతులు ప్రారంభైన తరువాత వాట్సాప్‌ల ద్వారా నిన్న వర్షం కారణంగా జనరేటర్ పాడవడంతో మధ్యాహ్న భోజనం పంపలేకపోతున్నామని ఉపాధ్యాయులకు వాట్సాప్ సందేశాలు వచ్చాయి. అయితే అప్పటికే విద్యార్థులు పాఠశాలలకు చేరడంతో విద్యార్థులు భోజనాలు లేక ఇబ్బందిపడ్డారు. చోడవరం పట్టణంలోని గునిశెట్టివారి వీధి(జీ.స్ట్రీట్) పాఠశాలలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఖాళీ కంచాలతో నిరసన తెలిపారు. విద్యార్థులకు సర ఫరా చేస్తున్న భోజనం సమంగా ఉండటం లేదని, భోజనంలో పురుగులు, రాళ్ళు ఉంటున్నాయని, సాంబారు, కూరలు రుచి లేకుండా ఉంటున్నాయని, కోడి గ్రుడ్డు మెనూలో ఉండటం లేదని ఆరోపించారు. ఈ నెలలో రెండు దఫాలు అకస్మాత్తుగా భోజనం సరఫరా నిలచిపోయిందని వాపోయారు.

***భోజనం రాకపోవడంతో ఒంటిపూ బడి నిర్వహణ-***

మధ్యాహ్న భోజనం రాకపోవడంతో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలకు ఒంటి పూట బడి నిర్వహించాఖలని జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశిం చినట్లు ఎంఈవో తెలిపారు.

ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు ఇచ్చిన సమాఛారం మేరకు ఎం.ఈవో పి.అచ్చుతరావుకు నవప్రయాష్ కిచెన్ గార్డెన్ వద్దకు వెళ్ళి పరిశీలించారు. అయితే అప్పటికే అక్కడ నవప్రయాష్ సిబ్బంది, సంబంధిత యాజమాన్యం లేకపోవడంతో విషయాన్ని జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులకు తెలపడంతో విద్యార్థులకు ఒంటి పూట బడి నిర్వహించి మధ్యాహ్నం శెలవు ఇవ్వాలని ఆదేశించినట్లు ఎంఈవో తెలిపారు.

# దంత సంరక్షణపై అవగాహన తప్పనిసరి



విశాఖ సిటీ: దంత సంరక్షణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే వెలగపూడి రామక ృష్ణబాబు, డాక్టర్. మహేంద్ర ఆజాద్ పేర్కొన్నారు. శంకర మఠం రోడ్ లోని శాంతిపురం వద్ద డెంటల్ క్లినిక్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, డాక్టర్. మహేంద్ర ఆజాద్ మాట్లాడుతూ నోటి సంరక్షణ కోసం తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలని సూచించారు.

ఓమ్ని ఆర్ కె మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. కె. రాధాక ృష్ణ మాట్లాడుతూ పరిశుభ్రత విషయంలో విశాఖ, దేశంలోనే ప్రముఖ నగరాల్లో ఒకటన్నారు. క్లోవ్ డెంటల్ ఆసుపత్రి ప్రపంచ స్థాయి చికిత్స అందించడంలో ఎప్పుడు ముందుంటుందన్నారు. అధునాతన చికిత్సను అందించడంలో క్లోక్ కు ఎనలేని పేరు ప్రఖ్యాతులు ఉన్నాయన్నారు

. లేజర్ అప్లికేషన్ వాడకంతో ఆపరేషన్ అనంతరం నొప్పి, అసౌకర్యం పరిమితంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు శిరీష కొమ్మూరి, క ృప, ప్రీతం, చల్ల చైతన్య, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కరణంచే ట్రాక్టర్ల ప్రారంభం



చోడవరంః స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా చోడవరం పంచాయతీ కార్యాలయంకు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసిన రెండు మహేంద్రా ట్రాక్టర్లను స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త ట్రాక్టర్లకు పూజలు నిర్వహించి, ప్రారంభించారు. అనంతరం పంచాయతీ పరిధిలో నెల కొన్న డ్రైనేజీ సమస్య తదితర వాటిపై ఈవోపిఆర్.డి ఆంజనేయులు, పంచాయతీ ఈవో జె.చంద్రశేఖర్ తదితరులతో చర్చించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఎలక్ట్రికల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసిపి.నాయకులు పల్లా నర్సింగరావు, పుల్లేటి వెంకటరావు, శ్రీకాంత్, మారిశెట్టి విద్యాసాగర్, ఏడువాక సత్యారావు,బొడ్డు శ్రీరామమూర్తి, రామక్రిష్ణ, శరగడం నాగేశ్వరరావు, మహిళా నాయకులు అల్లాడ భవాని, బొగ్గు శ్యామల, పంచాయతీ శానిటరీ ఇనస్పెక్టర్ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

విశాఖ సిటీ : ఎల్లప్పుడూ విశాఖ దక్షిణ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం దిశగా పని చేస్తానని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్కుమార్ పేర్కొన్నారు.

శుక్రవారం 29వ వార్డు లోని అచ్చెమ్మ పేటలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో వాసుపల్లి గణేష్ కుమార్ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు, శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ ట్రస్టీ మెంబర్ గనగళ్ల సత్యవతి మాట్లాడుతూ వాసుపల్లి గణేష్కుమార్ ను ఎమ్మెల్యేగా మరల ఎన్నుకున్నందుకు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న వాసుపల్లి గణేష్కుమార్ తమ నియోజకవర్గానికి ఎల్లప్పుడు ఎమ్మెల్యేగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

29వ వార్డు ప్రజలు మాట్లాడుతూ ఎటువంటి సమస్యలు ఉన్న గనగళ్ల సత్యవతి ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకు వెళ్లి తమ సమస్యల పరిష్కారానికి ఎనలేని క ృషి చేస్తోందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సత్యవతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గణేష్ కుమార్ కు ఘనంగా సన్మానం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వాసుపల్లి నారాయణ, కుమార్, రామానందం, అప్పన్న, వాసంతి, మనీ, సత్తి రాజులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఓయాసిస్ వైద్యులు




విశాఖ సిటీ: అడ్వాన్సుడ్ ఐవిఎఫ్ చికిత్స ద్వారా ఒయాసిస్ వైద్యులు అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. వివాహమై ఏడు ఏళ్లు అయినా సంతానం లేని సింహాచలం, లక్ష్మి దంపతులు ఓయాసిస్ రిప్రొడక్టివ్ మెడిసిన్ సెంటర్ గురించి తెలుసుకుని సెంటర్ను సంప్రదించారు. డాక్టర్ రాధిక పొట్లూరి వారికి పరీక్షలు నిర్వహించి పండంటి బిడ్డను జన్మనిచ్చే విధంగా క ృషి చేశారు. ఒయాసిస్ ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డాక్టర్ రాధిక పొట్లూరి మాట్లాడుతూ అత్యాధునిక పరీక్షల ద్వారా గర్భధారణ అవకాశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేయవచ్చు అన్నారు. సంతానలేమితో బాధపడుతున్న వారికి తమ సెంటర్ ను సంప్రదిస్తే చక్కటి ఫలితాలను అందిస్తామన్నారు. సెంటర్ సి ఓ సుధాకర్ జాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సంతానలేమికి మహిళలతో పాటు పురుషుల లోని లోపాలు కారణం కావచ్చని తెలిపారు. సంతానలేమికి సరైన కారణాలను గుర్తించి చికిత్స అందిస్తే సమస్య పరిష్కారం కావడం సాధ్యమని , సెంటర్ నందు అందుబాటులో ఉన్న అత్యాధునిక చికిత్సా విధానాల ద్వారా అనేకమంది సంతాన సౌభాగ్యం అందుకున్నారన్నారు. లక్ష్మి దంపతులు మాట్లాడుతూ తమకు సంతానప్రాప్తిని కలిగించిన వైద్యులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో లో ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యకు బాటలు వేసిన విక్రమ్ దేవ్ వర్మ

## ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రా యూనివర్శిటీః విశాఖ నగరాన్ని విద్యల నగరంగా తీర్చి దిద్దడానికి మహారాజ విక్రమ్ దేవ్ వర్మ విశేష కృషి సల్పారని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూలో విక్రమ్ దేవ్ వర్మ 150వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఏయూ భౌతిక శాస్త్ర విభాగంలోని విక్రమ్ దేవ్ వర్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆంధ్ర విశ్వవిద్యా లయం సైన్స్ కళాశాల స్థాపనకు ఆద్యునిగా ఆయన నిలుస్తారన్నారు. ఆయన అందించిన సేవలను పుస్తక రూపంలో తీసుకురావాలని, దీనిని వర్సిటీ పుస్తకరూపంలో ముద్రిస్తుందన్నారు. కార్యక్రమంలో ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ గిరిధర్ గమాంగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, ఇన్‌కంటాక్స్ చీఫ్ కమీషనర్ సి.ఆర్ పతి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏయూ టిఎల్ఎన్ సభామందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జైపూర్ రాజశంశీయురాలు మయూంఖ కుమారి డియో మాట్లాడుతూ విద్యా సంస్థలను స్థాపించి, విద్యా వ్యాప్తికి విక్రమ్‌దేవ్ వర్మ కృషిచేసేవారన్నారు. గరిజినులకు విద్యను అందించడానికి ప్రత్యేక కోటా గతంలో ఉండే దన్నారు. సాహితీ వేత్త డి.వి సూర్యారావు మాట్లాడుతూ విక్రమ్ దేవ్ వర్మ తెలుగు, సంస్కృత భాషల్లో పలు రచనలు జరిపారన్నారు. సాహిత్య, కళా రంగాలకు సైతం ఆయన ఎలనేని సేవలు అందించారన్నారు. ఆయన రచనలపై పరిశోధన చేయవచ్చునన్నారు. ఈ సందర్భంగా విక్రమ్ దేవ్ వర్మపై తీర్చిదిద్దిన ప్రత్యేక సంచికను ఆవిష్క రించారు. విక్రమ్ దేవ్ వర్మ 150వ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వివిధ పోటీల లో విజేతలుగా నిలచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో కలింగ ఒడియా అకాడమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీ నిర్ణయించిన ఫీజులే వసూలు చేయాలి

## ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్ర విశ్వవిద్యాలయంః ఏయూ అనుబంధ కళాశాలల్లో వర్సిటీ నిర్ణయించినఫీజులను మాత్రమే వసూలు చేయాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు స్పష్టం చేశారు. వర్సిటీ నిర్ధారించిన ఫీజుల కంటే అధికంగా వసూలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. వర్సిటీ నియమావళి ఉల్లంఘించే కళాశాలలపై కఠిన చర్యతలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నగరంలో పలు కళాశాలలో నిర్ధారిత ఫీజుల కంటే అధికంగా వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వీటిపై సదరు కళాశాలలను వివరణ కోరనున్నట్లు ఆయన తెలిపారు

# విద్యార్థినుల హాస్టల్ భవనం ప్రారంభం



ఆంధ్రవిశ్వవిద్యాలయంఃఏయూ మఠంలోని విద్యార్థినులకు నూతన హాస్టల్ భవనాన్ని వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు ప్రారంభించారు. శుక్రవారం ఉదయం ఎవిపి కాలనీలో రూ 2.5 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన రెండతస్థుల హాస్టల్ భవన సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. 56 గదులతో 120 విద్యార్థినులు ఉండటానికి వీలుగా ఈ హాస్టల్ నిర్మాణం జరిగింది. 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో హాస్టల్‌ను నిర్మించారు.

విద్యార్థినులకు ఉపయుక్తంగా హాస్టల్ భవనం అందుబాటులోనికి తీసుకురావడం పట్ల వీసీ హర్షం వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ అధికారులను ఆయన అభినందించారు. పనులు వేగవంతం చేస్తూ పూర్తిస్థాయిలో మౌళిక వసతులను సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎం.ప్రసాద రావు, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వినోద రావు, చీఫ్ ఇంజనీర్ ఎం.జి మాధవ బాబు, ఆచార్య వజీర్ మహ్మద్, ఆచార్య పాండురంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివిస్ ఉద్యోగి మృతి

భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ దగ్గర రోడ్డు దాటు తుండగా లారీ ఢీకొట్టాడంతో దివిస్ ఉద్యోగి మృతి చెందాడు. దీవిస్ కంపెనీ లో హెల్పర్‌గా పనిచేస్తున్న పిన్నింటి రామకృష్ణ 26 బుదవారం అర్థరాత్రి విధులు ముగించు కొని ఇంటికి చేరే క్రమం లో రోడ్ దా టు తుండ గా తగరపువలస వైపు వెళుతున్న లారీ ఢీ కొని అక్కడి కక్కడే మృతి చెందాడు గురువారం ఉదయం అతనిని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు మృతుడు శ్రీకాకుళం జిల్లా రాజాం మండలం పొగిరి గ్రామస్తుడుగా గుర్తించారు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం భీమిలీ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు భీమిలి ఎస్.ఐ సంతోష్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ శ్రీ శ్రీ సుభద్ర జగన్నాథస్వామి కళ్యాణ రథోత్సవ మహోత్సవాలు

భీమునిపట్నం : శ్రీశ్రీశ్రీ సుభద్ర జగన్నాథ స్వామి కళ్యాణ రథోత్సవ మహోత్సవాలు జూలై 3నుండి 12వరకూ నిర్వహించనున్నట్లు దేవా దాయశాఖ వంశపారంపర్యప్రధాన అర్చకులు రొంపిచర్ల సింగరాచార్య స్వామి తెలిపారు. 3న ఉదయం 6.30కు నేత్రోత్సవం,సాయంత్రం 6నుండి శ్రీ సుభద్ర జగన్నాధ స్వామి కళ్యాణ మహోత్సవం,4న ఉదయం9 గంటలకు తొలి రధయాత్ర, సాయంత్రం 4 గంటలకు వేద పురుషావతారం, 5న ఉదయం మత్స్యావతారం, సాయంత్రం ఆధ్యాత్మిక కార్యక్రమం, 6న ఉదయం కూర్మావతారం,సాయంత్రం ఆధ్యా త్మిక కార్యక్రమం,7న ఉదయం వరాహ నారసింహావతారములు, సాయంత్రం ఆధ్యాత్మిక కార్యక్రమం,8న ఉదయం వామనావతారం, సాయంత్రం ఆధ్యాత్మిక కార్యక్రమం,9న ఉద యం పరశురామావతారం,సాయంత్రం ఆధ్యా త్మిక కార్యక్రమం,10న ఉదయం రామా వతారం, సాయంత్రం ఆధ్యాత్మిక కార్యక్రమం, 11న ఉదయం కృష్ణావతారం, సాయంత్రం ఆధ్యా త్మిక కార్యక్రమం,12న ఉదయం శేషశయనా వతారం (తొలి ఏకాదశి) ఉదయం 7గంటల నుండి విశేష పూజలు,10.30కు గీతా పారా యణం, సాయం త్రం 4గంటలకు మారు రథోత్సవం రాత్రి 9గంటలకు తిరువీధి తరువాత వైకుంఠ మందిర ప్రవేశం,లక్ష్మీ జగన్నాయక సంవాదము వైభవంగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# గాయత్రీ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా పివి. నర్సింహారావు 99వ జయంతి



యలమంచిలి : యలమంచిలి మున్సి పాలిటీలో మెయిన్ రోడ్డు ప్రక్కన ఉన్న పివి నర్సింహారావు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ చంద్రమౌళి సోమేశ్వరరావు మాట్లాడుతూ భారత దేశ ప్రధానమంత్రి పదవిని అధిష్టిం చిన మొదటి దక్షిణాత్యుడు మరియు ఒకేఒక్క తెలుగువాడు మన పాములపర్తి వేంకట నర్సింహా రావు పివిగా ప్రసిద్దుడైన ఆయన బహుభాషావేత్త, రచయత, భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనత సొంతం చేసుకున్న వ్యక్తని 1957లో శాసనసభ్యుడిగా రాజకీయ జీవితం ఆరంభించిన పివి రాష్ట్ర మంత్రిగా, ముఖ్యమంత్రిగానే కాకుండా కేంద్ర రాజకీయా లలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టి, తొలి తెలుగు ప్రధానమంత్రిగా పేరు సంపాదిం చుకున్నారు. అయితే కాంగ్రెస్ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తి కాలం పాటు నడిపించడం అతని ఘనకార్యం అని ఆయన అన్నారు. అనంతరం గోశాల చైర్మన్ పట్టాభి రామయ్య ట్రస్టు ప్రధాన కార్యదర్శి పెద్దింటి సూర్య నారాయణలు మాట్లాడుతూ పివి నర్సింహారావు చాలా నిరాడంబరుడని, తన పిల్లలను కూడా ప్రధానమంత్రి కార్యాలయానికి దూరంగా ఉంచిన నిజాయతీపరుడని, అది కారాన్ని వ్యక్తిగత అవసరాలకు వాడుకోవడానికి ఎప్పుడూ అంగీకరించేవారు కాదని, అలాంటి వ్యక్తి చివరిదశలో కోర్టుల చుట్టూ తిరగడానికి ఆస్తులు అమ్ముకోవలసి వచ్చిందని, ఆయన కాగతి పట్టడానికి కారణం ఉత్తరాది లాబీ, కానీ ఎన్ని కష్టాలొచ్చినా తుదివరకూ నిండుకుండలానే ఆయన ఉన్నారు అని అన్నారు. ఈ కార్య క్రమంలో కూరాడా శ్రీనివాస్ రావు, అబ్బరాజు కామేశ్వరరావు, బాబీ, రమేష్, కర్రీ పాల అప్పారావు, చంద్రమౌళి సంతోష్ కుమార్, శ్రీనివాస్, వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్.వి.ఎస్ ఆప్టికల్ మరియు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



యలమంచిలి : యలమంచిలి పట్టణంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఆర్.వి.ఎస్ ఆప్టికల్ బి. రాఘవ మరియు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నేత్రశిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి మంచి స్పందన లభించింది. సుమారు 100 మంది పైగా రోగులు పాల్గొన్నారు.

పుష్పగిరి హాస్పిటల్ నుంచి వచ్చిన డాక్టర్ భీమశంకర్ తనిఖీ చేసి ఆపరేషన్ పడే పేషెంట్లను విజయనగరం తీసుకెళ్లి ఉచి తంగా కంటికి ఆపరేషన్లు చేయించడానికి తరలించారు.

రాఘవ మాట్లాడుతూ ప్రతి ఆర్నెల్లకు ఈ క్యాంపు తూచా తప్ప కుండా చేస్తానని అన్నారు. ఎంతోమందికి సరి అయిన కంటికి వైద్యం అంద లేక బాధపడేవారికి ఈ క్యాంపు దోహద పడు తుందన్నారు.

# జాబ్ మేళాలో 41 మంది ఎంపిక

దేవరాపల్లి : దేవరపల్లిలోని శారద శ్రీ జానియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాలో 41 మంది నిరుద్యోగులు ఉద్యోగ అవకాశానికి ఎంపికైనట్లు స్థానిక కళాశాల కరస్పాండెంట్ బీమవరపు కోటేశ్వరరావు తెలిపారు .నిరుద్యోగ యువతకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కౌశల్ గోదావరి వికాస్ కేంద్ర ప్రభుత్వ సంస్థ ,శారద శ్రీ జానియర్ కళాశాల అధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించామన్నారు .ఈ మేళాకు విశేష స్పందన లభించిందని అయన తెలిపారు ,ఎంపికయిన వారిని ఇండిగో, చిప్కార్డ్ ,పాకుస్కో, కియా వంటి సంస్థలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ నియామక పత్రాలను అందజేశామని కొటేశ్వరరావు తెలిపారు.


**WANTED**

**RECEPTIONIST**
Age below 33 yrs (F) (Married)
Should have minimum experience with DEGREE (P/F)

**FIELD ASSISTANT**
Age below 33 yrs (Male)
A degree Graduate with relevant experience with own bike is compulsory

Walk-in-Interview
30th June'19 (Sunday)
11.00 am onwards
at the address given below
with Bio-data & Photograph

**M.V.S. Jewel Park**
Ramatalkies Road, Vizag.
Ph: 9177 1012 42

# విజయభాను

## సంపాదకీయం

### మానభంగం అమానుషత్వమే..

దేశం యావత్తూ సిగ్గుతో తలదించుకునే రీతిలో జరిగిన అమానుషత్వానికి ఏడాదిన్నర కాలంలోనే తగిన శిక్షపడింది. జమ్మూకశ్మీర్‌లోని కఠువాలో ఎనిమిదేండ్ల పసిబాలిక అసిఫాపై సామూహిక అత్యాచారం, హత్య కేసులో ముద్దాయిలు ఏడుగురిలో ఆరుగురిని పంజాబ్‌లోని పాటియాలా ప్రత్యేక న్యాయస్థానం దోషులుగా తేల్చింది. అందులో ముగ్గురికి యావజ్జీవ కారాగార శిక్ష విధించగా మరో ముగ్గురికి సాక్ష్యాధారాలను నాశనం చేయటానికి ప్రయత్నించినందుకు ఐదేండ్ల శిక్షతో పాటు యాభై వేల రూపాయల జరిమానా విధించింది. ప్రధాన నిందితుడు సాం జిరాం కుమారుడిని సాక్ష్యాధారాలు లేనందున నిర్దోషిగా విడుదల చేసింది. గతేడాది జనవరిలో కఠువాలో ముస్లిం మతవర్గం సంచార తెగకు చెందిన ఎనిమిదేండ్ల బాలిక అసిఫాపై జరిగిన దారుణం దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపింది. అడవిలో మేతకు వెళ్లిన గుర్రాలను చూపిస్తామంటూ నమ్మబలికి అమాయక బాలికను కిడ్నాప్ చేసి సమీపంలోని ఓ ప్రార్థనా మందిరంలో బంధించి సామూహిక లైంగికదాడికి ఒడిగట్టారు. ఓ క్షణికావేశ దుర్ఘటనగా కాకుండా నిందితు లు అత్యంత అమానవీయంగా ఆ పసిబాలికకు నాలుగురోజులు మత్తు మందు ఇచ్చి మరీ లైంగికదాడికి పాల్పడ్డారు. ఆ తర్వాత విషయం బయటకు పొక్కకుండా ఉండటం కోసం సాక్ష్యాధారాలను నాశనం చేసేందుకు తలపై బండరాయితో కొట్టి హత్యచేశారు. మహిళలు, బాలికలపై జరుగుతున్న లైంగికదాడుల్లో కఠువా ఘటన అత్యంత అమానుషమైనదిగానే గాకుండా అనేక విధాలుగా దేశంలోనే అరుదైన దుర్ఘటనగా నిలువటం గమనార్హం. కఠువా ఘటన నేపథ్యంలో దేశంలో ముఖ్యంగా జమ్మూలో జరిగిన ఆందోళనలు, వాదవివాదాలు మరింత అందోళనకరమైనవి. ఓ నేరానికి మత రంగు పులిమి దోషులకు మద్దతుగా నిలువటం సమాజ విచ్ఛిన్నానికి పరాకాష్టగా చెప్పుకోవచ్చు. కశ్మీర్‌లో ఎంతమంది మహిళలపై దాడు లు జరుగటం లేదు, ఓ బాలికపై జరిగిన దాడికి ఇంత ప్రాధాన్యం ఎందుకనే వాదనలు వినిపించటం జుగుప్సాకరం. ఒకానొక దశలో పోలీసు లు కేసు నమోదు చేసుకోవటానికి కూడా నిరాకరించారు. ఇక నిందితులను అరెస్టు చేయటా న్ని నిరసిస్తూ హిందూ ఏక్తా మంచ్, కఠువా బార్ అసోసియేషన్ లాంటి సంస్థలు జాతీయ జెండాలు పట్టి ప్రదర్శనలు చేశాయి. నిందితుల కు మద్దతుగా జరిగుతున్న ప్రదర్శనల్లో అప్పటి పీడీపీ-బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంలోని బీజేపీ మంత్రులు కూడా పాల్గొన్నారు. నిందితులపై చార్జిషీట్ దాఖలు చేయటానికి వచ్చిన అధికారులను కఠువా బార్ అసోసియేషన్ అడ్డుకున్నది. దీంతో బాధితులు తమకు అక్కడ న్యాయం జరుగదని కేసును మరోచోటుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టుకు వెళ్లటంతో కేసు పంజాబ్‌లో ని పాటియాలా కోర్టుకు బదిలీ అయ్యింది. మరో వైపు అసిఫా కేసులో బాధితులకు న్యాయం జరుగాలని, నిందితులు శిక్షింపబడాలని మహి ళా న్యాయవాది దీపికాసింగ్ రజావత్ అలుపెరుగని పోరాటం చేశారు. ఆ క్రమంలో దీపికాసింగ్ ఎదుర్కొన్న సమస్యలు మరింత దిగ్భ్రాంతి కలిగించేవిగా ఉన్నాయి. జమ్మూకశ్మీర్‌నుంచి మిలిటెంట్ల దురాగతాలతో ఢిల్లీకి వలస వచ్చిన కశ్మీరీ పండిట్ కుటుంబానికి చెందిన మహిళగా దిపికాసింగ్ ముస్లిం బాలిక పక్షాన నిలువటాన్ని ఇరుగుపొరుగు వారు తీవ్రంగా తప్పుబట్టారు. రక్త సంబంధీకులు, ఇరుగుపొరుగు సాంఘిక బహిష్కరణకు గురిచేశారు. చివరికి కోర్టులోని సహ న్యాయవాదులు కూడా మాట్లాడటం మానేశారు. దేశద్రోహి ముద్ర కూడా వేసి సూటిపోటి మాటలతో, ఈసడింపులతో కాకుల్లా పొడుచుకుతిన్నారు. కఠువా ఘటన తీరు మాత్రమే కాదు, ఘటన వెనుక ఉన్న సామాజిక మూలాలు మరింత భీతిగొలిపేవిగా ఉన్నాయి. ముక్కుపచ్చలారని ఎనిమిదేండ్ల అమ్మాయిపై నడివయస్కులైన వారి తో సహా లైంగికదాడికి ఒడిగట్టడం వెనుక లైంగికాంశం ఎంతమాత్రం కాదు. గుర్రాలు, గొర్రెలు మేపుకొని బతికే నిస్సహాయ సంచార జాతికి చెందిన ముస్లిం సమూహాలను భయభ్రాంతులకు గురిచేసి ఆ ప్రాంతం నుంచి వారిని పారదోలటానికి నిందితులు ఎంచుకున్న కపట మార్గం అది. తద్వారా వారు ఆ ప్రాంతంలోని పచ్చికబయళ్ళను, వారి నివాస ప్రాంతాలను ఆక్రమించుకోవచ్చన్నది వారి పన్నాగం. ఆ నేపథ్యంలోంచే హిందూ జాగరణ్ మంచ్ లాంటి సంస్థలు లేవదీసి న వాదనలు అంతటి అమానవీయంగా, వివాదాస్పదంగా ఉన్నాయి. కేసు విచారణ సందర్భం గా న్యాయమూర్తి తేజ్వీందర్ సింగ్ చేసిన వ్యాఖ్యలు గమనార్హమైనవి.





విశాఖపట్నం కమీషనర్ ఆఫ్ పోలీస్ ( CP )గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ కుమార్ మీన IPS గారిని మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం తో మన విశాఖ నగర వైసీపీ అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం gvmc కమిషనర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన సుజన ని కలసి శుభాకాంక్షలు తెలిపారు. నగరంలో మంచినీటి సమస్య ఎక్కువగా ఉందని, పలుమార్లు విజ్ఞప్తి చేశామని, సమస్య జటిలం కాకుండా చూడాలని కోరారు. మడసర్లోవ పార్క్ ఆధునీకరణ చేపట్టి, మడసర్లోవ రిజర్వాయర్ లో నీటిని తరలించే కార్యక్రమం త్వరితగతిన చేపట్టాలని కోరారు. నగరం లో పలు సమస్యలను జీవీఎంసీ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు...

## రాజేంద్రసింగ్ పర్యటన జయప్రదం చేయండి

రావికమతం : కళ్యాణపులోవ రిజర్వాయర్ పరివాహక ప్రాంతంలో మైనింగ్ లీజులు రద్దు చేయాలని కళ్యాణపులోవ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు తలారి రవి డిమాండ్ చేశారు. కొత్తకోటలో కళ్యాణలోవ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా రవి మాట్లాడుతూ కళ్యాణపులోవ రిజర్వాయర్ నిర్మాణం చేసి 40 సంవత్సరాలు అవుతుందన్నారు. దీనిలో 5వేల ఎకరాలు 20వేల మంది రైతులు ఆధారపడి జీవిస్తున్నారన్నారు. గ్రానైట్ లీజులు ఇవ్వడం వలన పరివాహక ప్రాంతంలో కొండగెడ్డ ధ్వంసం చేయడం వల్ల కల్యాణలోవ రిజర్వాయర్ నీరు తగ్గిపోయిందన్నారు. కళ్యాణపులోవ రిజర్వాయర్ పరిధిలో 22.5 చదరపు కిలో మీటర్ల దూరం పరివాహక ప్రాంతం అని ఇరిగేషన్ అధికారులు రిపోర్టు ఇచ్చారన్నారు. పరివాహక ప్రాంతంలో గ్రానైట్ అనుమతులకు ఇరిగేషన్‌శాఖ ఎన్‌ఒసి ఇవ్వలేదన్నారు. కావున తక్షణమే లీజులు రద్దు చేయాలన్నారు. ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రి కృష్ణ నదిపరివాహక ప్రాంతంలో కరకట్లపై అక్రమాలను తొలగిస్తున్నారన్నారు. అదే విధంగా కళ్యాణపులోవ రిజర్వాయర్ పరివాహక ప్రాంతంలో ఇరిగేషన్‌శాఖ అనుమతులు లేవన్నారు. మైనింగ్ లీజులు వెంటనే రద్దుచేయు తీర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. భారతదేశపు జలమానవుడుగా ప్రసిద్ధి చెంది, అసియా నోబుల్ ప్రైజ్ వంటి రామన్‌మెగసేస్ అవార్డు గ్రహీత రాజేంద్రసింగ్ కళ్యాణపులోవ సందర్శనకు ఈ నెల 30వ తేదీన వస్తున్నారని, ఆయన పర్యటనను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు కె.గోవిందరావు, పరిరక్షణ కమిటి సభ్యులు సేనాపతిరాజా, సిహెచ్.లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి జాతీయ సమ్మేళనం పోస్టల్ విడుదల

యలమంచిలి రూరల్ : విశాఖలో జులై 6, 7, 8 తేదీల్లో జరుగు ఏఐటియుసి జాతీయ సమ్మేళనం విజయవంతం చేయాలని జిల్లా డిప్యూటి సెక్రటరీ ఎం.మన్మధరావు కోరారు. లైనుకొత్తూరు పౌర సరఫరాల గొడౌన్ వద్ద జాతీయ సమావేశాల వాల్‌పోస్టర్‌ను ఆయన విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మన్మధరావు మాట్లాడుతూ ప్రారంభం రోజున 15వేల మంది కార్మికులతో భారీ ర్యాలీ, అనంతరం బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె.రహమాన్, జిల్లా నేతలు కె.సింహాద్రి, ఎస్.రమణ, కార్మికులు పాల్గొన్నారు.

## బాధ్యతగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి

### ఎమ్మెల్యే ఉమాశంకరగణేష్

నర్సీపట్నం : అన్ని శాఖల అధికారులు బాధ్యతగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ అధికారులను కోరారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మాకవరపాలెం మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలంలో నెలకొన్న సమస్యలు, చేయాల్సిన అభివృద్ధి పనులను శాఖల వారీగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు



అర్హులైన వారందరికి అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాకవరపాలెం మండలానికి చెందిన అధికారులు పాల్గొన్నారు.

## కవి సమయం

### స్నేహం అంటే...

కుల మతాలకు అతీతమై
మనస్సులలో మమేకమై
మాధుర్య సుగంధాలను
విరాజిల్లే పరిమళపుష్పం ..'స్నేహం'

తన పర బేధాలను,
పెద్దా చిన్న తారతమ్యాలను
దరిచేరనివ్వని...
మానవుని మానస పుత్రిక ...'స్నేహం'

దాపరికాలకు తావులేని
స్వచ్ఛతకు మారుపేరై
నా అన్న వారు లేని సమయాన
నే నున్నానన్న బరోసా ...'స్నేహం'

ఆది అంతంలేని
అపురూప జ్ఞాపకం
ఆచంద్రార్కం మానవుని మనస్సులో
చిగురించే అనుభూతి ...'స్నేహం'

కాలం కొలవలేని
ఎన్నో వసంతాలను చూసి
భవిష్యత్తులో మరెన్నో వసంతాలను
వీక్షించే వెన్నల మాధుర్యం ...'స్నేహం'

హద్దులు ఎల్లలు ఎరుగనిది
విశ్వశాంతికై జనియించిన ఏకైక మూలకం ...'స్నేహం'

కవిత రచన
ఆర్.శంకర్

## కాపు తెలగ సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక



ములగాడ: కాపు తెలగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి ఇందులో భాగంగా 49 వాటి పరిధిలో గల ప్రకాష్ నగర్ కాపు తెలగ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకాగ్రతగా ఎన్నుకున్నారు ఈ ఎన్నికల్లో కాపునాడు నూతన అధ్యక్షునిగా మజ్జి మాలి నాయుడు ఉపాధ్యక్షునిగా హరిబాబు కోశాధికారిగా మడగల రాజేష్ లంక శ్రీను సహాయ కార్యదర్శి నడిగట్ల సాయిరాం ఎన్నికయ్యారు ఈ సందర్భంగా కాపు సంఘం నూతన అధ్యక్షులు మజ్జి మాలి నాయుడు మాట్లాడుతూ కాపు సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని కాపు సంఘం సభ్యులందరూ నా మీద నమ్మకంతో ఇంత బాధ్యత అప్పగించడం ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ఈ బాధ్యతలు అప్పజెప్పిన ప్రతి ఒక సభ్యునికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు శ్రీను కృష్ణ అప్పారావు నర్సింగ్ రావు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల భారీ కుట్ర భగ్నం

న్యూఢిల్లీ : జమ్మూ-కశ్మీరులో భద్రతా దళాలపై భీకర దాడి యత్నాలు భగ్నమయ్యాయి. భద్రతా దళాల వాహనాల శ్రేణులపై ఇంప్రొవైజ్డ్ ఎక్స్‌ప్లోసివ్ డివైస్ (ఐఈడీ)లతో విరుచుకుపడాలని ఉగ్రవాదులు పన్నిన కుట్ర శుక్రవారం భగ్నమైంది. రాష్ట్ర పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం ఓ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుబెట్టడంతో పెనుముప్పు తప్పింది. కొన్ని రోజుల నుంచి కొందరు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్లు గమనించామని జమ్మూ-కశ్మీరు పోలీసులు తెలిపారు. వారు భారత సైన్యం లేదా ఇతర భద్రతా దళాలపై ఐఈడీలతో దాడులు చేయాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం అందినట్లు తెలిపారు. శ్రీనగర్ బైపాస్ రోడ్డు ద్వారా ప్రతి రోజూ భద్రతా దళాల వాహనాలు ప్రయాణిస్తూ ఉంటాయని చెప్పారు.

# కొబ్బరితో కోటి లాభాలు



మదర్స్ డే, ఫాదర్స్ డే ఇంకెన్నింటికో వాటి వాటి విశిష్టతలను పేర్కొంటూ ప్రత్యేకంగా ఒకరోజు ఉన్నప్పుడు కొబ్బరికాయకు ఎందుకు ఉండ కూడదు? అదే చర్చ జరిగి ఇప్పుడు కొబ్బరికాయలకో దినం నిర్వహించాలని నిర్ణయించారు. జాతీయ వ్యవసాయ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలోని కోకనట్ డెవలప్ మెంట్ బోర్డ్ ఆధ్వ ర్యంలో ఈ వరల్డ్ కోకనట్ డే ఉత్సవాలు సెప్టెంబర్ 2న జరుగ నున్నాయి. అంతేకాదు ప్రపంచంలో కొబ్బరికాయల సాగులో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం సెప్టెంబర్ 2. అందుకే ఆ దేశాన్ని గౌరవిస్తూ కోకోనట్ డేకు సెప్టెంబర్ 2ను ఖరారు చేశారు. సెప్టెంబర్ 2న జకార్తాలో వరల్డ్ కోకనట్ డే ను ఆసియా పసిఫిక్ కోకనట్ కమ్యునిటీ ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. కొబ్బరి తనకంటూ ఒకరోజు రావడం చూసి మురిసిపోవడం ఆనందకరమే.

కొబ్బరికాయను అందరూ శుభప్రదముగా భావిస్తారు. మనదేశములో శుభకార్యాలకు కొబ్బరికాయ తప్పని సరి. కొబ్బరికాయ లేని పండుగ లేదంటే అతిశయోక్తి కాదు. కేరళీయులకైతే రోజూ అన్నింటిలోనూ కొబ్బరి కాయ, కొబ్బరి నూనె తప్పనిసరిగా వుండి తీరవలసినదే .వారి ఆరోగ్యమూ, సంపదా కొబ్బరిపంట మీద అదారపడి వున్నాయి. కోట్లాదిమంది జనం కొబ్బరి పంటనే జీవనాదారం చేసుకుని వుంటున్నారు .

కొబ్బరికాయలో నలబై%తొమ్మిది శాతం లారిక్ యాసిడ్ వుంటుంది .ఇది తల్లి పాలకు దాదాపు సరి సమానం అంట. కొబ్బరినూనెలో వుండే పాటియాసిడ్స్, వైరల్, ఫంగల్, బ్యాక్టీరియల్ వంటి మానవజాతి ఎదుర్కొనే రుగ్మతలను తగ్గించడములో సహాయ పడతాయి. పోషకాలతో కూడిన ఆహారాన్ని ,పానీయాన్ని అందిచడముతో పాటు ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. కొబ్బరి చెట్టులో ప్రతీ భాగము అన్నిరకాలగాను ఉపయోగ పడుతొంది. అందుకే

## సంకీర్తన

దీనిని మానవుల పాలిట కల్ప వృక్షము అంటారు.

విజయవాడలో సదస్సు

విజయవాడలో ఎంజీ రోడ్డులో స్వర్ణ వేదికలో కొబ్బరికాయల దినోత్సవం కార్యక్రమం జరగనుంది. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 500 మందికి పైగా కొబ్బరి సాగు రైతులు ఈ సదస్సుకు హాజరవుతారని అంచనా. కొబ్బరికాయల వాడకం ప్రాముఖ్యంపై ప్రజలకు తెలియజేయడం కూల్‌డ్రింక్‌ల కన్నా సహజసిద్ధమైన కొబ్బరి నీళ్లు తాగడంలో ప్రయోజనాలు వివరించడం కొబ్బరి పరిశ్రమలో పెట్టుబడులను ప్రోత్సహించడం ఈ వరల్డ్ కోకనట్ డే ఉత్సవాల ప్రధాన లక్ష్యం.

ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం

ప్రపంచంలో కొబ్బరికాయల సాగులో నెంబర్ 1 స్థానంలో ఉన్న ఇండోనేషియా వ్యవస్థాపక దినోత్సవం సెప్టెంబర్ 2. అందుకే ఆ దేశాన్ని గౌరవిస్తూ కోకోనట్ డేకు సెప్టెంబర్ 2ను ఖరారు చేశారు. సెప్టెంబర్ 2న జకార్తాలో వరల్డ్ కోకనట్ డే ను ఆసియా పసిఫిక్ కోకనట్ కమ్యునిటీ ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తోంది. కొబ్బరి తనకంటూ ఒకరోజు రావడం చూసి మురిసిపోవడం ఆనందకరమే. కొబ్బరికాయను అందరూ శుభప్రదముగా భావిస్తారు. మనదేశములో శుభ కార్యాలకు కొబ్బరికాయ తప్పనిసరి. కొబ్బరికాయ లేని పండుగ లేదంటే అతిశయోక్తి కాదు. కేరళీయులకైతే రోజూ అన్నింటిలోనూ కొబ్బరికాయ, కొబ్బరినూనె తప్పనిసరిగా వుండి తీరవలసినదే. వారి ఆరోగ్యమూ, సంపదా కొబ్బరిపంట మీద అధారపడివున్నాయి . కోట్లాదిమంది జనం కొబ్బరిపంటనే జీవనాధారం చేసుకుని వుంటున్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

# తల్లి రొయ్యల ఉత్పతిపై సమీక్ష



భీమునిపట్నం : భీమిలీ మండలం మంగామారి పేటలో ఆంధ్ర ప్రదేశ్ పశు సంవర్ధన, పాడి పరిశ్రమ, మరియు మత్స్య శాఖ వారు రాజీవ్ జలసంవర్ధన కేంద్రం ఆర్‌జిసిఎ తాస్పర్క్‌ని ప్రత్యేక ముఖ్య కార్యదర్శి పూనం మాల కొండయ్య సందర్శించారు. ఈ కేంద్రంలో తల్లి రొయ్యల ఉత్పత్తి జరుగు విధానాన్ని ఉత్పతిని సమీక్షించారు. ఈ కేంద్రం నుండి ఎన్ని హేచ రిలు తల్లి రొయ్య లను కొనుగోలు చేయుచున్నా రో ఏ ఏ సంవత్సరంల లో ఎంత మంది హేచ రీలు వీరి సేవలను సద్వినియోగం చే సు కున్నారో తెలుసు కున్నారు. ఈ కేంద్రం యొక్క సమగ్ర సమాచారం ను అర్‌జిసిఏ సహాయ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఏ ఆ నం ద కుమార్ వివరించారు. ఎక్కువ మంది హే చరీ ఆపరేటర్ లు తల్లి రొయ్య లను దిగుమతి చేసుకుం టున్నారు. స్థానిక తల్లి రొయ్య ల ఉత్పత్తి కేంద్రం నుండి కొనుగో లు తక్కువ గా ఉండు టకు కార ణాలు అడిగి తెలుసు కున్నారు ఇక్కడ వుండే సెక్షన్ఎ సెక్షన్ బి లని పరిశీ లించారు. మన దేశం లో మేక్ ఇన్ ఇండియా వ్యాప్తంగా ఇక్కడ తయారు అవుతున్నా నాణ్య మైన బ్రాడ్ స్టాక్ తల్లి రొయ్యల ఉత్పత్తి అవుచున్నందున హేచరీలు యజమానులు అందరూ ఇక్కడ స్టాక్ ని కొనుగోలు ఉపయోగ కరంగా వుంటా దని ఆర్‌జిసిఎ ప్రొడక్షన్ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ఆనంద్ కుమార్ అభి ప్రయా పడ్డారు. అలాగే ప్రక్కనే ఉన్న మహలక్ష్మి హేచ రీ నీ సంద్ర దించి హేచరి నిర్వహణ విది విధానాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ కమిషనర్ రామ శంకర్ నాయక్ పూడి కోటేశ్వర రావు మత్స్య శాఖ అదనపు సంచాలకు లు డాక్టర్ షాజీ, పి.ఫ ణి ప్రకాష్, మత్స్య శాఖ అభివృద్ధి అధికారి డాక్టర్ పి. శ్రీనివాసరావు, జి.విజయ పాల్గొన్నారు.

## జూలై 1న భీమిలి మండల సమావేశం

భీమునిపట్నం : భీమిలి మండల సాదారణ సమావేశం జూలై 1న నిర్వహించనున్నట్లు మండల అభివృద్ధి అధికారి ఎ.లవరాజు తెలిపారు. జూలై 1న ఉదయం 11గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో జరగబోయే ఈ సమావేశంనకు మండల స్థాయి అధికారులు అందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

## పాల సొసైటీలలో ఏకగ్రీవ అధ్యక్షులు ఎన్నిక



దేవరాపల్లి : మండలంలోని కలిగొట్ల, ముసిడిపల్లి పాల సొసైటీ లలో విశాఖ డైరీ పాల సంఘ అద్యక్షులుగా గోరుపాటు నరసింహమూర్తి, కుచ్చు అప్పారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .శు క్రవారం ఆయా గ్రామాల్లో పాల సొసైటీ ఎన్నికలు జరిగాయి ,కలిగొట్లలో మాజీ సర్పంచ్ దొగ్గ అన్నంనాయుడు అధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షలుతో పాటు డైరెక్టర్ గా యాళ్ల పైడితల్లి బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే తరహాలో ముషిడిపల్లి పాల సొసైటీ ఎన్నికకూడా జరిగింది .వీరి ఎన్నిక పట్ల సంఘ డైరెక్టర్లు, పాడి రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## ఖరీఫ్ రైతులకు సరిపడా విత్తనాలు అందించకపోవడం దారుణం

### సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ

నాతవరం : ఖరీఫ్ సీజన్‌లో రైతులందరికి సరిపడా విత్తనాలు అందుబాటులో లేకపోవడం దారుణమని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ ఆరోపించారు. శుక్రవారం ఇ.మాణిక్యం అధ్యక్షతన నాతవరం మండల సిపిఐ సమావేశంలో జరిగింది. ఈ సందర్భంగా బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ రైతులు విత్తనాల కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరిపడి నంత విత్తనాలు దొరక్క తీవ్ర ఆందోళన చెందు తున్నారన్నారు. రైతులకు ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహనరెడ్డి పెట్టుబడి సహాయం నిమిత్తం ప్రకటించిన రూ.12500 తక్ష ణమే ఇవ్వాలన్నారు. గిరిజనుల పాలిట శాపమైన బాక్సైట్ తవ్వకాలు జిఒ నెంబరు 97ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం పట్ల హర్షణీయమన్నారు. గిరిజన ప్రాంతంలో నిర్మిస్తున్న పోలీసు అవుట్ పోస్టుల వలన అమాయక గిరిజన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో గిరిజనులకు గిరిజన ఫ్రీ సరుకులు ప్రభుత్వ సహాయర్ధం ఇచ్చారని, గిరిజన గ్రామంలో 10, 15 కార్డులకు ఇచ్చి మిగిలిన వారికి ఇవ్వకుడా అందరికి అందినట్లు రికార్డులో చూపించడం దారుణమన్నారు. తక్షణమే వాటి పరిష్కారం ప్రభుత్వం చూపాలని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డిసిహెచ్.రాజు బాబు, జి.గురుబాబు, మహిళా సమాఖ్య భవానీ, మండల కార్యదర్శి డి.అజయ్‌బాబు, మాణిక్యం, అప్పారావు, కొండబాబు, రాజు పాల్గొన్నారు.

## 30న అనకాపల్లిలో విఆర్‌ఒల జిల్లా సంఘ సమావేశం

దేవరాపల్లి : జిల్లా విఆర్ఓ ల సంఘ సమావేశం ఈ నెల 30 న అనకాపల్లిలో నిర్వహిస్తున్నట్లు సంఘ జిల్లా అద్యక్షా, కార్యదర్శిలు ఎస్ టి.రామకాసు, గాలి పేతురు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లిలో ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తమ అధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుందన్నారు .జిల్లాల్లో వి అర్ ఓ బదిలీలపై చర్చించడం జరుగుతుందని ,కావున వి అర్ ఓలు అంతా హాజరుకావాలని వారు కోరారు.

## ఎంపిక చేసిన వస్త్రాలపై 50శాతం డిస్కౌంట్

విజయనగరం: జిల్లాలో దినదినానికి చేనేత వస్త్రాలపై పెరుగు తున్న ఆదరణ కారణంగా ఆప్కో చేనేతలపై ఎంపికచేసిన వస్త్రాలపై 50 శాతం ప్రత్యేక డిస్కౌంట్ ఇస్తున్నామని డివిజనల్ మార్కెటింగ్ అధికారి టి.జగదీశ్వరరావు తెలిపారు. వచ్చేనెల 20వ తేదీ వరకు జిల్లాలో ఉన్న విక్రయశాలల్లో అధునాతనమైన నూతన డిజైన్‌తో తయారైన మాధవరం, చీరాల, గద్వాల జరిచీరలు, పోచంపల్లి ఇల్కు, అన్నిరకాల కాటన్ సిల్కు, చేనేత చీరలు ఉన్నాయని తెలి పారు. బెడ్‌షీట్లు,తువాళ్ళు, మంగళగిరి, చీరాల కాటన్ డ్రెస్ మెటీరియల్స్ సరికొత్త స్టాకులపై 30 శాతం డిస్కౌంట్‌తో పాటు ఎంపిక చేసిన వస్త్రాలపై డిస్కౌంటట్ ఉంటుం దని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని చేనేత కార్మికు లకు సహాయ పడవలసిందిగా ఆయన కోరారు.

# రెవెన్యూ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



అనకాపల్లి : రెవెన్యూ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లతో అనకా పల్లి శాసన సభ్యులు గుడివాడ అమర్‌నాధ్ శుక్రవారం సమీక్ష నిర్వహిం చారు. స్దానిక ఎండీవో కార్యా లయానికి మొట్టమొదటి సారిగా ఆయన విచ్చేసారు. ఈసందర్బంగా తహశీల్దార్‌తో పాటు ఎండీవో, ఎంపీపీ కొణ తాల వెంకటసావిత్రి, జెడ్పీటీసీ పల్లె గంగ భవానీ, మండల ఉపాధ్యక్షులు గొర్లి అప్పలరాజు, తదితరులు ఎమ్మెల్యేలకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విజేతగా నిలిచిన సందర్బంగా పూల బోకే లు ఇచ్చి సత్కరించారు. హాజరైన అదికారులను మాజీ సర్పంచ్‌లను ఉద్దేశించి ప్రసంగించారు సంక్షేమ పథకాలు పేదలకు సక్రమంగా అందేలా అధికారులు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా, ప్రతీ ఒక్కరు పనిచేయాలన్నారు. తన దృష్టికి అవినీతి అక్రమాలు వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం నుండి నిధులు తీసుకువస్తానని గ్రామాల్లో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమ వివరాలను సిద్దం చేయాలన్నారు. అసంపూర్తిగా మిగిలి పోయిన పనులను పూర్తి చేయాలన్నారు. నవరత్నాల పథకాలను పూర్తి స్దాయిలో ప్రజలలోకి పూర్తి స్దాయిలో తీసుకు పోవాలన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అదికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో దంతులూరి దిలీప్ కుమార్, మందపాటి జానకిరామరాజు, ఆళ్ల నాగేశ్వరరావు, జాజుల రమేష్, గొర్లి సూరిబాబు, కరణం కృష్ణ, పిడి గాంధి, ఆడారి సూరిఅప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## " దశోపనిషత్తులు " పుస్తకావిష్కరణ



విజయనగరం: ఆధ్యాత్మిక రత్నదీప కళికలు ఉపనిషత్తులు అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు బొత్స సత్య నారాయణ అన్నారు. శుక్రవారం ఉదయం విజయనగరం జిల్లా కేంద్రానికి చెందిన రచయిత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ తెలుగు భాషా విశిష్ట సేవా పురస్కార గ్రహీత సముద్రాల గురు ప్రసాద్ రాసిన దశోపనిషత్తులు పుస్తకాన్ని బొత్స సత్యనారాయణ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేదాల సారమే ఉపనిషత్తులు అని వేదాలు భారతీయులకు భగవంతుడు ప్రసా దించిన వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బవిరెడ్డి శివప్రసాదరెడ్డి, పాణంగిపల్లి అశోక్, సత్తి అచ్చిరెడ్డి, రచయిత గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ వాలంటీర్లకు 18,844 దరఖాస్తులు



శ్రీకాకుళం : గ్రామపంచాయతీల్లో ప్రభుత్వం నియమించనున్న గ్రామవాలంటీర్ల కోసం నాటికి 18,844 దరఖాస్తులు వచ్చాయి. గురువారం నాడు 5191 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కున్నారు. జిల్లాలో 1141 గ్రామపంచాయతీల్లో 11,924 గ్రామ వాలం టీర్లను నియమించనున్నారు. నెలకు రూ. 5 వేల వేతనం ఇచ్చే ఈ వాలంటీర్ల నియామకానికి గిరిజన ప్రాంతాల్లో 10వ తరగతి, మైదాన ప్రాంతాల్లో ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగినవారి నుంచి జులై 5 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. దరఖాస్తుల స్వీకరణకు మరి కొద్ది రోజులు గడువు ఉన్నందున దరఖాస్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

## 2 నుంచి ఏఐవైఎఫ్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు



శ్రీకాకుళం : అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులు కడపలో వచ్చే నెల 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఏఐవైఎఫ్ ప్రతినిధులు తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని సీపీఐ కార్యాలయంలో శిక్షణ తరగతుల కరపత్రాలను విడుదల చేశారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యం కల్పిం చాలని జిల్లా ప్రధానకార్యదర్శి యుగంధర్ డిమాండు చేశారు. కడప ఉక్కు- ఆంధ్ర హక్కు నినాదంతో ఉద్యమానికి శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. యువత, నిరుద్యోగులు ఇతర వర్గాల ప్రజలు హాజరుకావాలని కోరారు.

## ఘనంగా గోపూజోత్సవం



విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో గోపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. శు క్రవారం ఉదయం లక్ష్మీదేవి తిరునక్షత్రం ఉత్తరా నక్షత్రాన్ని పురస్క రించుకుని సుస్వర వేదమంత్రాల నడుమ దేవాలయం ప్రధాన అర్చకులు చాణక్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవంలో నారాయణం నీరజవల్లి, రామ నారాయణం పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, ఎం వి రమణ, భక్తులు పాల్గొన్నారు.

## 3 నుంచి డివిఆర్ కప్ క్రికెట్ పోటీలు



అనకాపల్లి : మాజీ మంత్రి దాడి వీరభద్రరావు జన్మదినోత్సవం సందర్బంగా జూలై 3 నుండి డివిఆర్ పేరుతో ఉత్తరాంధ్ర క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శుక్రవారం తెలిపారు. ఈసందర్బంగా పోటీలకు సంబందించిన కరపత్రాలను రింగ్‌రోడ్‌లోని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యా లయంలో ఆవిష్కరించారు. ఈసంధర్బంగా నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ స్టేడియంలో ఈపోటీలు 3 న ప్రారంభమవుతాయన్నారు. దాడి రత్నాకర్ పోటీలను ప్రారంభిస్తారన్నారు. జూలై 15 వరకు క్రికెట్ పోటీలు జరుగుతాయన్నారు. 30వేల రూపాయలు మొదటి బహుమతి అందజేయడం జరుగు తుందన్నారు. రెండవ బహుమతి 20వేలు ఇవ్వడం జరుగుతుందని పాల్గొన్న ప్రతీ మ్యాచ్‌కు మాన్‌ఆఫ్‌ది మ్యాచ్, బెస్ట్ బ్యాట్స్ మేన్, బెస్ట్ బౌలర్ మరియు మ్యాన్ ఆఫ్‌ది సీరిస్ ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. పోటీలలో పాల్గొన్న జట్లు 70951 49524, 8523876667 నెంబరులో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కెఎం నాయుడు, కర్రి రుద్రి, కోరుకొండ రాఘవ, పీలా పూర్ణచంద్రరావు, కనకరాజు, భాను, మణిదీప్, దాడి త్రినాధ్, నాయుడు, జగదీష్, పరదేశినాయడు పాల్గొన్నారు.

## శ్రీక్షేత్రమ్‌లో ధనలక్ష్మీకి ప్రత్యేక పూజలు



విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువై యున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాల యంలో శుక్రవారం ఉదయం ధన లక్ష్మీకి ప్రత్యేక పూజలు గావిం చారు. దేవాలయం అర్చకులు భద్రం విద్యా సాగర్ ఆచార్యుల ఆధ్వ ర్యంలో వేదమంత్రాల నడుమ ధన లక్ష్మీకి స్నపనము, పంచామృత అభి షేకాలు, అర్చన గావించారు. ఈ కార్యక్రమంలో దుర్గాబాలాజీ, ఉమా దేవి దంపతులు, నీరజ,ప్రకాష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి సహాయ సహకార సంస్థ లాభాల బాటలో పయనిస్తున్నది : మేనేజర్ కె.రామకృష్ణ





సబ్బవరం : మండల కేంద్రంలో ఉన్న జాగృతి సంస్థ 24వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. జాగృతి సమావేశం 60 మంది సభ్యులతో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా విశాఖజిల్లా వైఎస్సార్ బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా కొటాన రాము మాట్లాడుతూ జాగృతి సంస్థలో రైతులతో వ్యవసాయం మరియు ఉద్యాన పంటలకు సంబంధించిన కార్యక్రమాలు చేయించడం హర్షనీయమన్నారు. ఈ సంస్థలో అందరూపాటిస్తున్న క్రమశిక్షణ చాలా బాగుందని, ఇలాగే కొనసాగాలని సభ్యులనుకోరారు. రైతులతో కూడా మంచి కార్యక్రమాలు చేయించాలని సంస్థ మేనేజర్ రామకృష్ణ కోరారు. సంస్థ మేనేజర్ కె.రామకృష్ణ మాట్లాడుతూ జాగృతి సహాయ సహకార సంస్థ మంచి లాభాల బాటలో పయనిస్తుందన్నారు.1995లో సభ్యత్వం 10 రుసుముతో ప్రారంభించామన్నారు.నేటికి అంచెలం చెలుగా ఎదిగిందన్నారు. అప్పట్లో ఋణాలు తీసుకోవడానికి ప్రతి ఒక్కరూ భయపడేవారన్నారు.గత 25 సం,,లుగా జాగృతి సంస్థ మహిళలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి,మరియు యువత స్వయం ఉపాధి వైపు పయనించడం, ఆర్థికంగా బలపడడానికి కృషి చేయడం చాలా సంతోషంగా ఉన్నారు. జాగృతి సంస్థలో ఇన్సూరెన్స్ సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం 18సం,, నుండి 60సం,, మధ్య ఉన్నవారికి వర్తిస్తుందన్నారు. అప్పు తీసుకున్న సభ్యుడు ఏ కారణంచేతనైనా మరణించినట్లయితే ఆ అప్పును ఇన్సూరెన్సు ద్వారావచ్చే సొమ్ము ఉప యోగపడుతుందన్నారు.

జాగృతి సంస్థ గ్రామీణ ప్రాంతంలోవైద్య సహాయం అందిస్తుందన్నారు. ఉపాధి అవకాశం కూడా అందిస్తుందన్నారు.పరవాడ,కె.కోటపాడు, సబ్బవరం మండలంలో ఉన్న ప్రజలు ఈ అవకా శాలనువినియోగించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు సెక్రటరీవినోద్, రఘురామ్, శ్రీనువాసరావు, కె.శివరామకృష్ణ, అత్యధికంగా మహిళలు, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సింహగిరి ఘాట్ రోడ్ విస్తరణ పనులు ప్రారంభం



సింహాచలం :శ్రీ వరాహలక్ష్మీనారసింహస్వామి వారి ఘాట్ రోడ్డు వ్యూ పాయింట్ వద్ద విస్తరణ పనుల నేడు సింహాచలం దేవస్థానం ఈ ఓ కె .రామాచంద్రమోహన్ కొబ్బరికాయకొట్టి పూజలు చేసి పనులకు శ్రీ కారం చుట్టారు .గతకొన్నిరోజులుగా భక్తుల వాహనాలరద్దీ భారీగా పెరగడంతో వ్యూ పాయింట్ వద్ద ట్రాఫిక్ సమశ్యలు ఎదురవడంతో రోడ్డికి పక్కగా ఉన్న కొండను తొలిచి రోడ్డును విస్తరించనున్న నేపథ్యంలో శుక్రవారం పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం అదికారులు అర్చకస్వాములు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఘనంగా వనదుర్గమ్మవారి ఆలయంలో చండీ హోమం



అన్నవరం.....తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో వనదేవతగా పూజలు అందుకొంటున్న వనదుర్గమ్మవారి గుడిలో శుక్రవారం ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా,పుణ్యవచనం అమ్మవారికి మూల,మంత్ర జపములు చండీ సప్తపతి పారాయణములు నిర్వహించారు.11గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలు చల్లపల్లి. ప్రసాద్ శర్మ,కొంపెల్ల.మూర్తి, కుచిబొట్ల.ప్రసాద్,కంచిబట్ల.వరదయ్య,మరియు వేదపండితులు,అర్చకులు

నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసి ఈరంకి.జగన్నాధరావు,చైర్మెన్ ఐవి రోహిత్,చైర్మెన్ సీసీ అత్తి.సత్యనారాయణ, ఆలయ సిబ్బంది,గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.వేదపండితుల వేదాశీస్సులు అనంతరం భక్తులకు తీర్ధ,ప్రసాదాలు అంద జేసారు.

# సత్యదేవుడ్ని దర్శించిన జాయింట్ కలెక్టర్ లక్ష్మి షా



అన్నవరం...... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని తూ.గో.జిల్లా జాయింట్ కలెక్టర్ లక్ష్మి షా శ్రీ స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో ఎంవి.సురేష్ బాబు,చైర్మెన్ ఐవి రోహిత్,సూపరింటెండెంట్లు అనకాపల్లి .ప్రసాద్,గొల్లు.సత్యనారాయణ ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీస్సులు అందజేశారు. అనంతరం సూపరింటెండెంట్ అనకాపల్లి.ప్రసాద్ శ్రీ స్వామివారి ప్రసాదమును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆరై భాస్కర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానం వ్రత పురోహితులకు హెల్త్ కార్డులు వితరణ



అన్నవరం..... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం దేవస్థానం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం వ్రత విభాగంలో పనిచేస్తున్న వ్రత పురోహితులకు శుక్రవారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎంవి.సురేష్ బాబు,చైర్మెన్ ఐవి.రోహిత్ లు సంయుక్తముగా కలసి హెల్త్ కార్డులను అంద జేశారు.

ఈ సందర్భంగా కర్రి.వైకుంఠరావు,వ్రత విభాగం అధ్యక్షుడు కర్రి.నాని నాగాభట్ల. కామేశ్వరరావు తదితరులు హెల్త్ కార్డుల పంపిణీపై హర్షం వ్యక్తం చేసారు.

# ట్రాఫిక్ నిబంధనలను గౌరవిస్తే రహదారిపై భద్రత

*గీతంలో ఎమ్‌విఐ అధికారి బుచ్చిబాబు*



సాగర్‌నగర్ : రహదారిపై భద్రతలో సురక్షితంగా గమ్యస్థానాన్ని చేరాలంటే ప్రతి ఒక్కరు విధిగా ట్రాఫిక్ నిబంధనలను గౌరవించాలని మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ బుచ్చిబాబు సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నూతన విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలలో శుక్రవారం ఆయన రహదారి భద్రతపై ప్రసంగించారు. రహదారిపై ప్రయాణించే వారు నిర్లక్ష్యంతో వాహనాలు నడపడం వల్ల కుటుంబానికి దూరం అవుతారని పేర్కొన్నారు.

వాహన సామర్ధ్యంపై సరి అయిన అంచనా లేకుండా మితిమిరిన వేగంతో ద్విచక్ర వాహనాలు నడుపుతున్న యువత ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు అమలు జరుగుతాయని, మత్తు పదార్ధాలు సేవించి వాహనం నడిపితే పోలీసు కేసులు నమోదయి భవిష్యత్ లేకుండా పోతుందని హెచ్చరించారు. హెల్మెట్ వాడకం, వేగ నియంత్రణ, ట్రాఫిక్ నబంధనలకు అనుగుణంగా రహదారిపై ప్రయాణం ద్వారా ప్రమాదాలు జరకుండా చూసుకోపచ్చునన్నారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి కల్నల్ రాజు యువతలో దేశభక్తి నిండుగా ఉంటే ప్రతి రంగంలోను అగ్రస్థానంలో నిలుస్తామన్నారు. ఉన్నత విలువలతో జీవించడం, సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించడం, యువతను నిజమైన దేశభక్తులుగా నిలుపుతాయన్నారు. కార్యక్రమ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్.వి.ఎస్.వేణుగోపాల్ మాట్లాడుతూ జీవతంలో ఎద్దైనా సాధించగలమనే దృఢ సంకల్పం విద్యార్థులకు అవసరమని,వాహనాలపై వ్యామోహన్ని తగ్గించుకుని దానికోసం చేసే వ్యయంతో స్టార్టప్ కంపెనీలను ప్రారంభంచవచ్చునని సూచించారు. కార్యక్రమంలో పలువురు విభాగాధిపతులు పాల్గోన్నారు.



# గిరిప్రదక్షణలో పాల్గోన్న భక్తుల్లో భక్తి భావాన్ని చాటిచెప్పాలి

సుమారు 10 లక్షల మంది వస్తారని అంచనా



సింహాచలం: సింహాద్రినాధుని గిరిప్రదక్షిణ ఏర్పాట్లపై రాష్ట్ర దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ కార్యనిర్వహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ వివిధ వివిధ విభాగాల ఉన్నాతాధికారులు,అధికారులతో శుక్రవారం కొండపైన స్వామివారి నిత్యకల్యాణ మండపంలో సమావేశమయ్యారు. స్వామివారి గిరిప్రదక్షణ జూలై 15వ తేదీన అంటే సోమవారం జరుగనుంది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ భక్తులకు మంచినీటి ప్యాకెట్ లు, మందులు(పెయిన్ కిల్లర్స్) అందజేయాలన్నారు. దేశంలో ఉన్న అన్ని పుణ్యక్షేత్రాల్లో గొప్పదైన సింహాచలం దేవస్థానం అంటూ భక్తులు అంటున్నారని గుర్తుచేశారు. గిరిప్రదక్షణ మహోత్సవంలో మన రాష్ట్రంతో పాటు తెలంగాణ ,దేశ ,విదేశాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారన్నారు . గిరిప్రదక్షణతో ఆద్యాత్మికంగా సామాజిక మార్పు వచ్చిందని ప్రాచీన సంస్కృతీ సాంప్రదాయాల పట్ల ప్రజల్లో కనిపిస్తున్న భక్తీతో పాటు గౌరవ ప్రపత్తులు ప్రతిబింబించిన అద్భుత సంఘటన అన్నారు. ఈ సంవత్సరం సుమారు 10 లక్షల మంది భక్తులు పాల్గొంటారని అంచనా అదేవిదంగా దారి పొడవునా భక్తులకు దేవస్థానం తరపున వివిధ రూపాలలో సేవలు అందించాలని అధికారులకు హితవు పలికారు. అదేవిధంగా గిరిప్రదక్షణలో పాల్గోన్న భక్తుల్లో ఐక్యతాభావాన్ని చాటి చెచెప్పేలా సేవలందించాలని కోరారు . అదేవిధంగా భక్తులకు తగినంత ప్రసాదాలు , అల్పాహారాలు అందించి ఆహార వృదా కాకుండా చూడమని హితవుపలికారు. సమావేశంలో జివిఎంసి అధికారులు, విధ్యుత్ విభాగం అధికారులు, పోలీస్ అధికారులు , దేవస్థానం సాంకేతిక విభాగం ఇఇ కోటేశ్వరరావు , డీఈ రమణ , రాంబాబు , సహాయా కార్యనిర్వాహణాధికారులు ఎంవికె ఆచార్యులు, రాఘవకుమార్ ,శ్రీనివాసరావు, ఆర్ వివి ఏసెస్ ప్రసాద్, ఏఈలు మురళీకృష్ణ, అసిస్టెంట్ స్థపతి అమ్మన్నరాజా,సూపరెండెంట్లు రమణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అనధికార నిర్మాణాలను తొలగించిన జీవీఎంసీ జోన్-1 అధికారులు



మధురవాడ,మహా విశాఖ జోన్-1 పరిధిలోని 5 వ వార్డ్ పరిధి లో అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన భావనల పై అధికారులు కొరడా రులిపించారు సిబ్బందితో కలిసి జోన్ వన్ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు వివరాల్లోకి వెళితే 5 వవార్డ్ పరిధిలోని పిలకవాని పాలెం లో నిర్మాణంలో ఉన్న జి ప్లస్ టు పద్ధతిలో అనుమతులు తీసుకుని సెల్లార్ లో పార్కింగ్ స్థలాన్ని ఆక్రమించి దుకాణాలు నిర్మిస్తున్న వాటిని గుర్తించి టౌన్ ప్లానింగ్ అధికారులు ఆ నిర్మాణాన్ని తొలగించారు అలాగే ఐదవ వార్డ్ లో ఇంద్ర నగర్ లో సెల్లార్ జి ప్లస్ త్రీ పద్ధతిలో నిర్మాణానికి అనుమతి పొంది అనధికారంగా అదనపు అంతస్తు నిర్మిస్తున్న నిర్మాణాన్ని గుర్తించి అధికారులు తొలగించారు ఈ తొలగింపు కార్యక్రమం లో వార్డ్ బిల్డింగ్ ఇన్స్పెక్టర్ తేజ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విశాఖలో యం.హెచ్. రావు అశీతి మహోత్సవం 30న

## రాష్ట్రం నలుమూలల నుంచి హాజరవుతున్న కాపు ప్రతినిధులు



ఉత్తరాంధ్ర కాపు సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త మల్లెం హనుమంతు రావు అశీతి మహోత్సవం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు..ఈ నెల 30న ఆదివారం విశాఖ ఎంవిపి కాలనీ లో గల ఆళ్వార్ దాస్ మైదానం ఎదురుగా వున్న ఐఐఎఎం ఆడిటోరియంలో సాయంత్రం ఐదు గంటలకు ఈ వేడుకలు నిర్వహిస్తున్నారు .

హనుమంత రావు జన్మించి 80 వసంతాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని అయన అభిమానులు జన్మదిన వేడుకలతో పాటు ఆత్మీయ సత్కారం చేస్తున్నారు. మానవ సేవయే మాధవ సేవ అంటూ సమాజ సేవకు హనుమంతు రావు ప్రతిరూపంగా నిలిచారు . కాపుల్లో అట్టడుగున వున్న వారిని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నిత్యం పరితపించే కాపు బీష్మాచార్యులు. శ్రీ కృష్ణదేవరాయ ధార్మిక సంస్థను ఏర్పాటు చేసి శ్రీ శైలం లో 150 గదుల కాపుల వసతి భవనాన్ని ఏర్పాటు చేశారు . హనుమంతరావు ఇండియా సిమెంట్ కంపెనీ సలహదారుగా, ఆంధ్ర సిమెంట్ మాన్యుఫాక్చర్ అసోసియేషన్ వ్యవస్థాపక సీఈవోగా, యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యకులుగా సేవలు అందించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాసరావు, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్, కరణం ధర్మశ్రీ, బొత్స అప్పల్నానర్సయ్య, మాజీ ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్ బాబు, చింతలపూడి వెంకటరామయ్య, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తదితరులు పాటు రాష్ట్ర నలుమూలల నుంచి అన్ని రంగాల నుంచి కాపు సంఘాలు ప్రతినిధులు హాజరు కానున్నారు. అశీతి మహోత్సవం ను విజయవంతం చేయాలనీ ఉత్తరాంధ్ర కాపు సంఘాల సమాఖ్య కన్వీనర్ సంకు వెంకటేశ్వరావు పిలుపు నిచ్చారు .

# అవుట్సోర్సింగ్ సిబ్బంది మృతి



యానం విద్యాశాఖ కార్యాలయంలో అవుట్సోర్సింగ్ సిబ్బంది గా పనిచేస్తున్న పైడి మళ్ళ మురార్జి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు స్థానిక భీమ నగర్ గ్రామానికి చెందిన murarji గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కాకినాడ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు మృతి పట్ల పుదుచ్చేరి ఆరోగ్య శాఖమంత్రి మల్లాడి కృష్ణారావు, విద్యాశాఖ అధికారి కాలె సాయినాథ్, ఉపాధ్యాయులు సిబ్బంది ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# ప్రమాదవశాత్తు మత్స్యకారుడి మృతి

యానాం : అయ్యన్ నగర్ గ్రామానికి చెందిన ఓలేటి నారాయణమూర్తి 63 బోర్డుపై వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి నదిలో పడి మృతి చెందారు కాట్రేనికోన పరిధిలోని పోలీసులు కేసు నమోదు చేశారు యానం ప్రాంతానికి చెందిన బోటు యజమాని సిబ్బందితో కలిసి వేటకు వెళ్లడంతో నారాయణమూర్తి ప్రమాదవశాత్తు కాలుజారి నదిలో మునిగిపోవడంతో గల్లంతైన నారాయణ మూర్తి ని గాలించి మృతదేహాన్ని యానాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు అనంతరం మృతదేహానికి పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అందజేశారు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారుజ

# కనకదుర్గ ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు



అన్నవరం ....... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో తొలిపావంచాల వద్ద వేంచేసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ముందుగా విఘ్నేశ్వర పూజ చేసి శ్రీ సూక్త విధానంగా అమ్మవారికి షోడశోపచారాలతో పూజ చేసి అనంతరం ఆలయ అర్చకులు వారనాసి.రాంబాబు,మేడూరి.శ్రీనివాస శర్మ,అల్లంరాజు.భవన్నారాయణ,పెండ్యాల. నరసింహారావు, మురళి, ప్రయాగ.రాంబాబు తదితరులు ఆధ్వర్యంలో శ్రీసూక్త పారాయణ చేస్తూ సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం అమ్మవారికి మంగళ కరమైన హారతి సమర్పించి ప్రసాదాన్ని నివేదన చేసి మంత్రపుష్పాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాన్ని వీక్షించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

# మరిడిమాంబ ముగింపు ఉత్సవాలు పాల్గోన్న ఎమ్మెల్యే గణబాబు



ములగాడ: గత మూడు రోజుల నుండి 49వ వార్డు చింతలలోవ గ్రామ దేవత మరిడి మాంబ ఉత్సవాలు జరుగుతున్న విషయం తెలిసినదే దీనిలో భాగంగానే ముగింపు రోజు సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గణబాబు

పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్న అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం పంచి పెట్టారు ఆలయ ధర్మకర్త తెదేపా జిల్లా వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల నర్సింగరావు పర్యవేక్షణలో జరిగిన ఈ ముగింపు ఉత్సవాలు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నీలపు జోగిబాబు గల్లా చిన్న ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జూన్ 29, 30వ తేదీలోగా పన్ను చెల్లించి వడ్డీ రాయితీ పొందండి

***- కమిషనర్ డా.జి.సృజన***

విశాఖపట్నం :- మహా విశాఖపట్నం నగరపాలక సంస్థకు చెల్లించవలసిన ఆస్తిపన్ను, ఖాళీస్థలం పన్నులను జూన్ 29, 30వ తేదీలలో వడ్డీ లేకుండా చెల్లించవచ్చునని కమిషనర్ డా.జి.సృజన ఒక ప్రకటనలో పేర్కోన్నారు. 2019-20 మొదటి మరియు రెండవ ఆర్దిక సంవత్సరమునకు గాను జివియంసికి ఆస్తిపన్ను మరియు ఖాళీస్థలం పన్నులను అన్ని జోనల్ కార్యాలయం నందు గల సౌకర్యం కేంద్రాలు, జివియంసి ప్రధాన కార్యాలయం నందుగల సౌకర్యం కేంద్రం మరియు అన్ని మీ-సేవా కేంద్రాలలో చెల్లించవచ్చును. కావున ప్రజలు సదరు విషయాన్ని గమనించి జివియంసి అభివృద్ధికి, పురోగతికి తోడ్పడవలసినదిగా కోరారు. అదేవిధంగా 30వ తేది ఆదివారం కూడా పన్నులను స్వీకరిస్తారని పేర్కోన్నారు.

# గ్రామ వలంటీర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

రోలుగుంట : గ్రామ వలంటీర్ల పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ గౌరీశంకర్ తెలిపారు.

శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు.

దరఖాస్తుదారులు ఇంటర్ ఉత్తీర్ణులై, వయో పరిమితి 30.6.2019 నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలని చెప్పారు. ఆసక్తి గలవారు ఆన్‌లైన్‌లో వచ్చే నెల 5వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక ఉంటుందన్నారు.

# ముగిసిన విజయనిర్మల అంత్యక్రియలు



బహుముఖ ప్రజ్ఞాశాలి, దర్శక శిఖామణి విజయ నిర్మల అంతిమ సంస్కారాలు అశ్రునయనాల మధ్య ముగిశాయి. అనారోగ్యంతో గురువారం కన్నుమూసిన అసమాన నటీమణికి కుటుంబ సభ్యులు, అభిమానులు తుది వీడ్కోలు పలికారు. అంతకముందు, నానక్‌రామ్‌గూడలోని క ృష్ణ నివాసంలో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు విజయనిర్మల భౌతికకాయానికి నివాళులర్పించారు. అనంతరం నానక్‌రామ్‌గూడ నుంచి ఔటర్ రింగ్‌రోడ్డు మీదుగా రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు సమీపంలోని విజయ క ృష్ణ గార్డెన్స్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. తమ అభిమాన నటిని కడసారి చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. సినీ, రాజకీయ ప్రముఖులు, బంధువుల అశ్రునయనాల మధ్య విజయక ృష్ణ గార్డెన్స్‌లో విజయ నిర్మల అత్యక్రియలు జరిగాయి. అమె కుమారుడు నరేష్ .. అంతిమ సంస్కారాలు నిర్వహించారు.



















## రివ్యూ: బ్రోచేవారెవరురా

**కొన్ని సినిమాలు టైటిల్‌తోనే మనసులు లాగేస్తాయి. 'బ్రోచేవారెవరురా' టైటిల్ ఆ కోవకే చెందుతుంది. ఈ సినిమాను ప్రతి ఒక్కరూ చూడాల్సిందేనంటూ చిత్ర బ ృందం బాగా ప్రచారం చేసింది. ఈ సినిమాను ఆడపిల్లల కోసమే ఒప్పుకొన్నానని శ్రీ విష్ణు ఒకానొక సందర్భంలో చెప్పారు. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహించిన ఈ చిత్రం శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అందరూ గొప్పగా మాట్లాడుకుంటున్న ఈ సినిమాలో అంతగా ఏముంది? చూద్దాం.**



కథేంటంటే: మిత్ర(నివేదా థామస్)కు భరతనాట్యం అంటే ఇష్టం. చిన్నప్పుడే అమ్మానాన్నవిడిపోతారు. దీంతో తల్లి దగ్గర పెరుగుతుంది. ఆమె చనిపోవడంతో ఇష్టం లేకపోయినా తండ్రి దగ్గరకు వచ్చి ఉంటుంది. మిత్ర తండ్రి కాలేజ్ ప్రిన్సిపల్. దీంతో అదేకాలేజ్‌లో మిత్ర ఇంటర్‌లో చేరుతుంది. అయితే, చదువంటే అస్సలు ఇష్టం ఉండదు. మరోపక్క తండ్రి క్రమశిక్షణ పేరుతో కఠినంగా వ్యవహరిస్తుంటాడు. అలాంటి సమయంలో ముగ్గురు యువకులు ఫ్రెండ్స్ అవుతారు. అందులో రాహుల్ (శ్రీవిష్ణు) చాలా అల్లరి కుర్రాడు. చదువంటే అతనికీ ఇష్టం ఉండదు. తండ్రి క్రమశిక్షణ తట్టుకోలేక ఇల్లు వదలి పారిపోవాలనుకుంటుంది మిత్ర. దీంతో డబ్బుల కోసం ఈ నలుగురు కలిసి కిడ్నాప్ డ్రామా ఆడతారు. మిత్రను కిడ్నాప్ చేసి రూ.8లక్షలు డిమాండ్ చేస్తారు. ఆ చిన్న పొరపాటు వల్ల వీళ్ల జీవితాలు ఎలా తారుమారు అయ్యాయి? ఎవరెన్ని కష్టాలు పడాల్సి వచ్చింది? వాటి నుంచి ఎలా బయటపడ్డారన్నదే కథ.

ఎలా ఉందంటే: ఇదొక కిడ్నాప్ డ్రామా. వాళ్లకు వాళ్లే కిడ్నాప్ అయ్యి, డబ్బు వసూలు చేసుకునే కథలు చాలా వచ్చాయి. 'దొంగాట' ఆ కోవలోకి చెందినదే. కానీ, ఈ చిత్రం వాటి కన్నాకాస్త భిన్నంగా ఉంటుంది. ఒక పక్క వినోదాన్ని పంచుతూ, మరోవైపు కథలో కొత్త మలుపులకు చోటిస్తూ, చివర్లో ఈ కాలం అమ్మాయిలకు చెప్పాల్సిన ఒక మంచి మాటను చెప్పారు. దర్శకుడు కథను వినోదాత్మకంగా మొదలు పెట్టాడు. కాలేజ్‌లో క్వశ్చన్ పేపర్లు దొంగిలించే సన్నివేశం ప్రేక్షకులను హాయిగా నవ్విస్తుంది. కిడ్నాప్ డ్రామా, అందుకోసం వేసిన స్కెచ్‌లు చాలా సరదాగా అనిపిస్తాయి. ఈ కిడ్నాప్ డ్రామాను ఒక దర్శకుడి కథకు, ముడిపెట్టడం కూడా తమాషాగా అనిపిస్తుంది. స్క్రీన్‌ప్లే ప్రధానమైన చిత్రమిది.

తొలి సగంలో చూపించిన కొన్ని సన్నివేశాలకు, ద్వితీయార్ధంలోని కీలక సన్నివేశాలకు ముడి పెట్టాడు దర్శకుడు. అవన్నీ కథలో కీలకం. ప్రథమార్ధం ఎంత సరదాగా సాగుతుందో, ద్వితీయార్ధం అంత ఉత్కంఠ కలిగిస్తుంది. ఒక విధంగా చెప్పాలంటే, ద్వితీయార్ధం తెరపై చూపించడం కత్తిమీద సాములాంటిది. దర్శకుడికి ఇక్కడే పూర్తి మార్కులు పడతాయి. కథనం ఉత్కంఠత కలిగిస్తూనే, వినోదపు పాళ్లు ఎక్కడా తగ్గకుండా చూసుకున్నాడు. రెండు కథల్ని ముడి పెట్టిన విధానం బాగుంది.

ఎవరెలా చేశారంటే: శ్రీ విష్ణు చాలా చలాకీగా నటించాడు. అల్లరి పిల్లాడిగా అతని నటన ఆకట్టుకుంటుంది. నివేదా థామస్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ. ద్వితీయార్ధంలో ఆమె పాత్రను కట్టేసినప్పటికీ తొలి సగంలో తను కూడా ఉత్సాహంగా కనిపించింది. సత్య, నివేదా పేతురాజ్‌లది మరో ట్రాక్. అది కూడా కథలో భాగమై ఉండటం వల్ల ఈ రెండు పాత్రలు కూడా ఆకట్టుకుంటాయి. సత్య చాలా సహజంగా నటించాడు. స్నేహితులుగా కనిపించిన ప్రియదర్శిని, రాహుల్ రామక ృష్ణ ఈ సినిమాకు కావాల్సిన టైం పాస్ అందించారు. అమాయకపు ఎస్సైగా హర్షవర్ధన్ నటన మెప్పిస్తుంది. ఈ సినిమాలో చిన్న పాత్రలో కనిపించిన ప్రతీ నటుడు తన పాత్రకు న్యాయం చేశాడు.

సాంకేతికంగా.. విశాల్ భరద్వాజ్ నేపథ్య సంగీతం బాగుంది. పాటలు కథలో మిళితం అయిపోయి సాగాయి. ఇది పూర్తిగా దర్శకుడి సినిమా. స్క్రీన్‌ప్లేలో మలుపులు గమ్మత్తుగా ఉన్నాయి. సినిమా అంతా ఒకే పంథాలో సాగడం అంత తేలికైన విషయం కాదు. ఏ సన్నివేశాన్నీ వ ృథా కాకుండా ప్రతి పాత్రనీ ఉపయోగించుకుంటూ చిత్రాన్ని చాలా ఆహ్లాదకరంగా మలిచాడు. నిర్మాణ విలువలు బాగున్నాయి.

## రివ్యూ: కల్కి



'అ!' సినిమాతో దర్శకుడు ప్రశాంత్ వర్మ, 'పీఎస్-ఎల్‌వి గరుడ వేగ' సినిమాతో రాజశేఖర్ మంచి విజయాలు అందుకున్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో 'కల్కి' సినిమా వచ్చింది. టైటిల్, టీజర్‌తోనే ప్రేక్షకుల్లో సినిమాపై అంచనాలు ఏర్పడ్డాయి. మరోసారి ఖాకీ అవతారంతో ఈరోజు ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కల్కి' ఎలా ఉన్నాడో తెలుసుకుందాం.

కథేంటంటే: 1980వ దశకం అది. కొల్లాపూర్‌లో పెరుమాండ్లు (శత్రు)తో కలిసి ఎమ్మెల్యే నరసప్ప (అశుతోష్ రాణా) ఎన్నో అరాచకాలకు పాల్పడుతుంటాడు. వాళ్లని చూస్తే జనం భయపడిపోతుంటారు. నరసప్ప తమ్ముడు శేఖర్‌బాబు (సిద్ధు జొన్నలగడ్డ) మాత్రం ఊళ్లో మంచివాడిగా పేరు తెచ్చుకుంటాడు. ఇంతలో శేఖర్‌బాబు దారుణ హత్యకు గురవుతాడు. ఊళ్లో చెట్టుకి వేలాడదీసి కాల్చేస్తారు. అతని హత్య కేసుని పరిశోధించడానికి ఐపీఎస్ అధికారి కల్కి (రాజశేఖర్) ఊళ్లోకి అడుగుపెడతాడు. ఆ క్రమంలో కల్కికి ఎలాంటి విషయాలు తెలిశాయి? శేఖర్‌బాబుకి ప్రజల్లో ఉన్న ఆదరణని చూసి అతని సోదరుడే చంపాడా? లేక పెరుమాండ్లా? అసలు ఆ హత్య కేసుని కల్కి ఎలా ఛేదించాడు? ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుగా పేరు తెచ్చుకున్న కల్కికి నవభారత్ పాత్రికేయుడు దేవదత్తా (రాహుల్ రామక ృష్ణ ) కేసు పరిశోధనలో ఎలా సహకరించాడు? తదితర విషయాల్ని తెరపై చూడాల్సిందే.

ఎలా ఉందంటే: పరిశోధన ప్రధానంగా సాగే చిత్రమిది. తీగ లాగితే డొంక కదిలినట్టుగా ఒక హత్య కేసుని ఛేదించడానికి సిద్ధం కాగా, దాని చుట్టూ ముడిపడి ఉన్న విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుంటాయి. అవన్నీ థ్రిల్లింగ్‌గా, పరిశోధన ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుంటే ఈ సినిమా ఫలితం మరోలా ఉండేది. కానీ చాలా సన్నివేశాలు ప్రేక్షకుడి ఊహకు తగ్గట్టుగా సాగుతుంటాయి. ప్రథమార్ధంలో కథేమీ లేకపోవడంతో సన్నివేశాలు సాగదీసిన భావన కలుగుతుంది. ప్రథమార్ధం సన్నివేశాలన్నీ కూడా హత్య కేసుపై అనుమానాల్ని రేకెత్తించడానికే ఉపయోగించుకున్నాడు దర్శకుడు. పరిశోధన మాత్రం ఎంతకీ ముందుకు సాగదు.

కథేమీ చెప్పకుండా కాలక్షేపం చేయిస్తున్న భావన ప్రేక్షకుడిలో కలుగుతుంది. విరామం సమయానికి మాత్రం కథలో కాస్త వేగం పెరుగుతుంది. ప్రథమార్ధంలో లేవనెత్తిన అనుమానాల్ని ఒక్కొక్కటిగా నివ ృత్తి చేసే క్రమంలో కథ ముందుకు సాగుతుంది. చివరి పది నిమిషాలు సినిమాకి కీలకం. శేఖర్‌బాబుని ఎవరు హత్య చేశారన్న విషయం బయటపడే సమయంలో వచ్చే సన్నివేశాలు ఆసక్తిని రేకెత్తిస్తాయి. కానీ ఈ హత్య కేసుని ఛేదించడానికి కల్కినే ఎందుకు వచ్చాడన్నది మాత్రం ప్రశ్నగానే మిగిలిపోతుంది. పరిశోధనాత్మక థ్రిల్లర్ చిత్రాలు తరచుగా ప్రేక్షకుల ముందుకొస్తుంటాయి. అయితే ఆసక్తి, ఉత్కంఠని రేకెత్తిస్తూ సాగే చిత్రాలే ఆదరణ పొందుతుంటాయి. 'కల్కి' ఉత్కంఠ రేకెత్తించడంలో విఫలమైంది. కథనం పరంగా చాలానే కసరత్తులు చేశారు కానీ ఆ ప్రయత్నాలు పెద్దగా ఫలితాన్నివ్వలేదు. కథలో కూడా బలం లేదు.

ఎవరెలా చేశారంటే: రాజశేఖర్ పోలీస్ పాత్రలకి పెట్టింది పేరు. కల్కిలాంటి పాత్ర ఆయనకి కొట్టినపిండే. కానీ ఆయన నటనలో, కనిపించిన విధానంలో ఇదివరకటి ఆకర్షణ కరవైనట్టు అనిపించింది. ప్రథమార్ధం కంటే కూడా ద్వితీయార్ధంలో బాగా కనిపించారు. రాహుల్ రామక ృష్ణ కథానాయకుడితో పాటే కనిపిస్తుంటారు. ఆయన యాసతో, నటనతో చాలా సన్నివేశాల్లో నవ్వించారు. అదాశర్మ వైద్యురాలిగా అందంగా కనిపించింది. నందితా శ్వేత పాత్ర కథలో కీలకం. కానీ కొన్ని సన్నివేశాల్లోనే ఆమె కనిపిస్తుంది. అశు తోష్ రాణా, శత్రులు అలవాటైన పాత్రల్లోనే కనిపిస్తారు. సిద్ధు జొన్నలగడ్డ పాత్ర, ఆయన




అభినయం మెప్పిస్తాయి. చరణ్‌దీప్, నాజర్, పూజిత పొన్నాడ తదితరులు పాత్రల పరిధి మేరకు ఆకట్టుకుంటారు. సాంకేతికంగా సినిమా ఫర్వాలేదనిపిస్తుంది. దాశరథి శివేంద్ర కెమెరా పనితనం మెప్పిస్తుంది. సంగీత దర్శకుడు శరవణన్ భరద్వాజ్ అంతగా ప్రభావం చూపించలేకపోయారు. 'అ!'తో మెప్పించిన ప్రశాంత్ వర్మకి 'కల్కి' విషయంలో కథ, కథనాలపై పట్టు దొరకలేదేమో అనిపిస్తుంది. అక్కడక్కడా మాత్రమే ఆసక్తిగా కథని చెప్పారు. నిర్మాణ విలువలు ఉన్నతంగా ఉన్నాయి.



# విద్యార్థుల మెనూలో అపశృతి

## వామన్నం తిన్న వెంటనే వాంతులు .. బిసి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు అస్వస్థత
## హుటాహుటిన వైద్య సేవలు .. పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి





నర్సీపట్నం : విశాఖ జిల్లా నర్సీపట్నం పెదబొడ్డేపల్లిలో ఉన్న జ్యోతిరావుపూలే బిసి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు విద్యార్థులు శుక్రవారం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఉదయం మెనూ ప్రకారం గుడ్లు, పాలు అందించిన సిబ్బంది తర్వాత అల్పాహారంగా వామన్నం అందించారు. దీన్ని తిన్న కొద్ది సేపటికి 30 మంది విద్యార్థులు కడుపు నొప్పి, వాంతులు రావడంతో సిబ్బంది వెంటనే వైద్యులకు సమాచారం అందించారు. వీరిలో సమాచారం అందుకున్న వెంటనే వైద్యాధికారి డాక్టర్ విమలగిరి గురుకుల పాఠశాలకు చేరుకొని విద్యార్థులకు వైద్య సేవలు అందించారు.



తీవ్ర అస్వస్థతకు గురైన తొమ్మిది మంది విద్యార్థులను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకరగణేష్ ఏరియా ఆసుపత్రికి చేరుకున్నారు. చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

విద్యార్థులు ఆరోగ్యం ఆహారం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని చెప్పారు. అనంతరం పాఠశాలకు వెళ్లి అక్కడ అస్వస్థతకు గురైన విద్యార్థులతో మాట్లాడారు. సంఘటన ఎలా చోటుచేసుకుందో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి పారిశుద్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ రవిబాబుకు ఫోన్‌లో ఆదేశించారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

ఆయనతో పాటు మున్సిపాలిటీ వైసిపి అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, ఇతర నాయకులు పాల్గొన్నారు.



విశాఖ జిల్లా జి.వి.ఎం.సి కమీషనర్ సుజన మేడమ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గ వారిగా రివ్యూ మీటింగ్ మరియు ప్రజా సమస్యల పై వివరాలు తెలియచేసిన విశాఖపట్నం తెలుగుదేశం శాసన సభ్యుడు గణబాబు . వాసుపల్లి గణేష్ కుమార్, వెలగపూడి రామకృష్ణబాబు

## పోర్టుకమ్యూనిటీ సిస్టమ్ 1ఎక్స్ రోడ్ షో...




విశాఖపోట్నం: స్థానిక పోర్టు ట్రస్టులో నౌకా వాణిజ్య ప్రయోజనాల కోసం విశాఖపోర్టు ట్రస్టు, ఇండియన్ పోర్టు అసోసియేషన్లు పోర్టల్ ( ఒక సంస్థ)తో కలిసి పోర్టు కమ్యూనిటీ సిస్టమ్ 1 ఎక్స్ రోడ్డు షో ను నిర్వహించారు. రోడ్డు షో ను పోర్టు డిప్యూటీ చైర్మన్ శ్రీ పిఎల్ హరనాధ్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కమ్యూనిటీ సిస్టమ్ పై అవగాహన కల్పించేందుకు అన్ని మేజర్ పోర్టులలో రోడ్డు షోలను నిర్వహించాలని ఇండియన్ పోర్టు అసోసియేషన్ తలపెట్టింది. ఇందులో భాగంగా మొదటి రోడ్డు షో ను విశాఖపట్నం పోర్టు ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టింది. నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో విశాఖపట్నం పోర్టు ట్రస్టు ముందు వరుసలో నిలుస్తోంది. అందువల్లనే కమ్యూనిటీ సిస్టమ్ పై నిర్వహించిన మొదటి కార్యక్రమాన్ని విశాఖపట్నం పోర్టు ట్రస్టు నుంచి ప్రారంభించినట్లు ఐపిఏ ప్రతినిధులు వెల్లడించారు.

రోడ్డు షో కు విశాఖపట్నం పోర్టు ట్రస్టు పరిధిలోని అన్ని విభాగాల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పోర్టు ట్రస్టు వాణిజ్య విభాగం, షిప్పింగ్ ఏజెంట్స్, కస్టమ్స్ హౌస్ ఏజెంట్స్, టెర్మినల్ ఆపరేటర్స్, కంటైనర్ ఫ్రైట్ స్టేషన్ , మెరైన్ డిపార్ట్ మెంట్, పోర్టు ఆరోగ్య విభాగం, కస్టమ్స్ అధికారులు విశాఖపట్నం పోర్టు ట్రస్టు అధికారులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డిప్యూటీ చైర్మన్ మాట్లాడుతూ గడచిన రెండేళ్లుగా భారత ప్రభుత్వం వివిధ వాణిజ్య విభాగాలతో కలిసి అవలంభిస్తున్న నూతన విధానాల వల్ల ఈ జ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భారత ర్యాంకింగ్ మరింత మెరుగైందని వెల్లడించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగమైన పోర్టు కమ్యూనిటి సిస్టమ్ 1ఎక్స్ సరిహద్దు వాణిజ్యాన్ని మరింత వేగవంతం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. పోర్టు కమ్యూనిటి సిస్టమ్ అనేది అత్యంత సులభమైన విధానమని మారీటైమ్ వాణిజ్యంలో 27 విభిన్న విభాగాలను వినియోగించుకోవడంలో సరళమైన విధానమని ఆయన అన్నారు.

ఈ రోడ్డు షో లో ఇండియన్ పోర్టు అసోసియేషన్ చీఫ్ ఇన్ఫర్ మేషన్ అధికారి అరుణ్ చక్రవర్తి, కస్టమ్స్ డిప్యూటీ కమీషనర్ ధర్మరాజు విశాఖపట్నం పోర్టు ట్రస్టు ట్రస్టీ మూర్తి లు పాల్గొన్నారు.

## నేవల్ చీఫ్ తూర్పు నౌకాదళం సందర్శన



విశాఖ సిటీః నేవల్ సిబ్బంది చీఫ్ అడ్మిరల్ కరమ్‌బీర్ సింగ్ తూర్పు నౌకాదళాన్ని సందర్శించారు. నేవల్ చీఫ్‌గా మే 31న పదవీ బాధ్యతలు స్వీకరించి తరువాత తొలిసారి తూర్పు నౌకదళాన్ని సందర్శించారు. తూర్పు నౌకాదళ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ అతుల్ కుమార్ జైన్ నేవల్ చీఫ్‌కు సాదర స్వాగతం పలికారు. ఆయన ఐఎన్ఎస్ డేగ వద్ద గౌరవ వందనం స్వీకరించారు.

3 రోజుల పర్యటనలో భాగంగా ఆయన నేవల్ సిబ్బందితో సంభాషించనున్నారు.



## చంద్రబాబు భద్రత మరింత తగ్గింపు

అమరావతి: మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత చంద్రబాబుకు రాష్ట్ర ప్రభుత్వం భద్రతను మరింత కుదించింది. ఇప్పటికే ఆయన కుటుంబ సభ్యులకు భద్రతను తొలగించటంతో పాటు, చంద్రబాబు వాహనశ్రేణిలో స్థానిక పోలీసులు ఇవ్వాల్సి ఉన్న ఎస్కార్ట్, పైలెట్ క్లియరెన్స్ వాహనాలను తొలగించిన సర్కారు తాజాగా మరో వివాదాస్పద చర్యకు పూనుకుంది. చంద్రబాబుకు ఉండే ఇద్దరు ప్రధాన భద్రతా అధికారులను తొలగించటంతో పాటు వీరికి అనుబంధంగా ఉండే ముగ్గురు ఆర్.ఐల నేతృత్వంలోని దాదాపు 15 మంది సిబ్బందిని పూర్తిగా తప్పించారు.

2004 నుంచి 2014 వరకు పదేళ్లు ప్రతిపక్షంలో ఉండగా ఒక అదనపు ఎస్పీ, ఒక డీఎస్పీ, ముగ్గురు ఆర్ఐ బృందాలతో చంద్రబాబుకు గత ప్రభుత్వాలు భద్రత కల్పిస్తూ వచ్చాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం అందరినీ తొలగించి ఇద్దరేసి కానిస్టేబుళ్లు చొప్పున రెండు బృందాలుగా 2+2గా కేటాయించడం వివాదాస్పదమవుతోంది. 2003లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మావోయిస్టులు మందుపాతర పేల్చి హత్యాయత్నానికి పాల్పడిన ఘటన తెలిసిందే. అప్పటి నుంచి ఆయనకు జడ్‌ప్లస్ భద్రతతో పాటు ఎన్ఎస్‌జీ భద్రత కల్పించారు. ఇటీవలే చంద్రబాబు విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చేసరికి ఆయన కుటుంబానికి భద్రతను తొలగించారు.

## ఇరు రాష్ట్రాల సీఎంల చర్యలను స్వాగతిస్తున్నాం

అమరావతి : అక్రమ కట్టడాలన్నింటి కూల్చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు ఏపీ బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ. శు క్రవారమిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల చర్చలను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవాలన్న ఆలోచన మంచిదే అన్నారు. కరువు ప్రాంతాల సాగు, తాగు నీటి కష్టాలు తీర్చే దిశగా చర్చలు జరగాలని కోరుకున్నారు. కేసులున్నవారే బీజేపీలో చేరుతున్నారనడం సరి కాదన్నారు. నిందితుల విషయంలో చట్టం తన పని చేసుకుపోతుందని తెలిపారు.

## జీ-20 అంటే ..?




న్యూఢిల్లీః అంతర్జాతీయ వేదికలపై జీ-2, జీ-4, జీ-7, జీ-10, జీ-15, జీ-20 వంటి పేర్లు తరచూ వినిపిస్తుంటాయి. వీటిల్లో అత్యంత శక్తిమంతమైంది జీ-20 గ్రూపు. ఇది ప్రపంచ జనాభాలో మూడింట రెండొంతులకు.. ప్రపంచ జీడీపీలో 85శాతం వాటాకు.. అంతర్జాతీయ వాణిజ్యంలో 75శాతానికి.. పరిశోధనల ఖర్చులో85 శాతానికి.. ఇదీ దీని శక్తి. ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలు మొత్తం మనకు ఈ వేదికపైనే కనిపిస్తాయి. ఇక్కడ తీసుకొనే నిర్ణయాలకు అంతర్జాతీయంగా చట్టబద్ధత లేకపోయినా.. ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేస్తాయి.

### ఆవిర్భావం..

1997లో ఆసియాలో ఆర్థిక సంక్షోభం తలెత్తిన తర్వాత ప్రపంచంలో ఆర్థికంగా శక్తిమంతమైన దేశాలన్నీ కలిసి గ్రూపు ఏర్పాటు చేయాలని భావించాయి. దీంతో 1999 బెర్లిన్‌లో తొలిసారి జీ20 సదస్సును నిర్వహించారు. వాస్తవానికి జీ20 ప్రధాన కార్యాలయం వంటిది ఏమీ లేదు. ఏ దేశంలో సదస్సు నిర్వహిస్తారో ఆ దేశమే ఏర్పాట్లు చూసుకొంటుంది. ఆ దేశమే అధ్యక్షత వహిస్తుంది. ఈ అధ్యక్ష ఎన్నిక కోసం జీ20ని ఐదు గ్రూపులుగా విభజించారు. గ్రూపులు వారీగా అధ్యక్ష బాధ్యతలు అందుతాయి. ఆ గ్రూప్‌లో ఓటింగ్ నిర్వహించి ఎంపిక చేస్తారు. 2022లో భారత్‌లో నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది.

### సభ్యదేశాలు ఇవే..

అర్జెంటీనా, బ్రెజిల్, చైనా, జర్మనీ, ఇండోనేసియా, జపాన్, ఆస్ట్రేలియా, కెనడా, ఫ్రాన్స్, ఇండియా, ఇటలీ, మెక్సికో, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, రష్యా, టర్కీ, అమెరికా, దక్షిణాఫ్రికా, సౌదీ అరేబియా, యూకే, యూరోపియన్ యూనియన్. వీటికి అదనంగా ఆహ్వానిత దేశాలు సంస్థలు ఉంటాయి. 2008 నుంచి స్పెయిన్ శాశ్వత ఆహ్వానిత దేశం. జీ-20లో పాకిస్థాన్ లేదు. 2019లో నెదర్లాండ్స్, స్పెయిన్, థాయ్‌లాండ్, చిలీ, సింగపూర్, వియత్నాం, ఈజిప్ట్, సెనెగల్‌లను ఆహ్వానించారు. ఇక సంస్థల విషయానికి వస్తే వరల్డ్ బ్యాంక్, ఐరాస, అంతర్జాతీయ కార్మిక సంస్థ, ఓఈసీడీ, డబ్ల్యూహెచ్‌వో, ఐఎంఎఫ్, డబ్ల్యూటీవో, ఫైనాన్షియల్ స్టెబిలిటీ బోర్డు, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్‌లు దీనికి హాజరవుతాయి.

### ఎటువంటి అంశాలను చర్చిస్తారు..

జీ-20 దేశాలు ముఖ్యంగా విస్తృతమైన ఆర్థిక అంశాలతో కూడిన అజెండాను చర్చిస్తాయి. వీటికి ప్రపంచ స్థాయి ప్రాధాన్యం ఉండాలి. సమకాలీన అంశాలను కూడా వీటిల్లో చేరుస్తారు. ముఖ్యంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, ఫైనాన్షియల్ మార్కెట్లు, పన్నుల విధానాలు, ఆర్థిక విధానాలు, అవినీతిపై పోరాటం వంటి అంశాలపై చర్చలు ఉంటాయి. వీటితో పాటు కొన్ని అనుబంధంగా ఉండే అంశాలపై కూడా చర్చ చేపడుతుంటారు. పర్యావరణ మార్పులు, ప్రపంచ ఆరోగ్యం, ఉగ్రవాద వ్యతిరేక పోరాటం వంటివి ఉంటాయి.

2019 జీ20 సమావేశం ఐదు ఉద్దేశాలు..

(1) ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, (2) వ్యాపారం , పెట్టుబడులు, (3) సృజనాత్మకత, (4) పర్యావరణం, శక్తి, (5) ఉద్యోగ కల్పన,

2019 జీ20 పాల్గొనే ప్రముఖ నేతలు..

జపాన్ ప్రధాని షింజో అబే, చైనా అధ్యక్షుడు షీజిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత్ ప్రధాని మోదీ, ఫ్రాన్స్ ప్రధాని మాక్రోన్, జర్మనీ ఛాన్స్‌లర్ మెర్కెల్, బ్రిటన్ ప్రధాని థెరిస్సామే, సౌదీ యువరాజు మహమ్మద్‌బిన్ సల్మాన్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడ్యూ.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com